వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం20, ఫిబ్రవరి, 2023 16 పేజీలు

## రెండు కోట్ల నిధులతో పాలకుర్తిలో సేవాలాల్ భవనం


మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
16లో..




# సర్కారు సూచనలు పట్టించుకోని.. బ్యాంకర్లు

2లో..

రైతులకు తప్పని లీగల్ నోటీసులు
లబోదిబో మంటున్న అన్నదాతలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** రుణమాఫీపై ఒక స్పష్టతను ఇస్తూ ఇటీవల ప్రభుత్వం బ్యాంకర్‌లకు పలు సూచనలు ఇస్తూ ఆదేశాలు ఇచ్చినా బ్యాంకర్లు పట్టించుకోవడం లేదు. పాత రుణాలు మాఫీ కాక కొత్త రుణాలు పుట్టక వ్యవసాయ రైతులు అప్పుల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. పాత రుణాల మాఫీ కాక కొత్త రుణాలు దొరకక వ్యవసాయ రైతాంగం బ్యాంకుల్లో డిఫాల్టర్‌ల జాబితాలో చూపిస్తుండడంతో వ్యవసాయ రైతాంగం ఉక్కిరి బిక్కిరి అవుతుంది. వాస్తవంగా ప్రభుత్వ ఎన్నికల హామీల్లో భాగంగా డిసెంబర్ 11,2018 లోపు ఒక లక్షరూపాయలలోపున్న పంట రుణాలను మాఫీ చేస్తున్నట్లు హామీలు కురిపించారు. ఇచ్చిన హామీల మేరకు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. మాఫీ చేయనున్న ఒక లక్షరూపాయలలోపు ఉన్న రుణాలను నాలుగు దఫాలుగా రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు విధి విధానాలను ఖరారీ చేసి బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారు.

ఎమ్మెల్యేపై అనుచితవ్యాఖలతో మానుకోటలో

# ఉద్రిక్తత



షర్మిల పాదయాత్ర రద్దు ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటి కేసునమోదు, అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలింపు

**ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్:** మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల చేసిన అనుచిత వ్యాఖలు తీవ్రదుమారం లేపి మానుకోటలో ఉద్రిక్తతకు దారిసింది. యాత్రరద్దు చేసి షర్మిలను అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించారు. షర్మిల చేపట్టిన ప్రజాప్రస్తానం పాదయాత్ర ఈనెల 18న (శనివారం) మహబూబాబాద్ జిల్లాకేంద్రంకు చేరుకుని స్థానిక యంఆర్‌ఓ సర్కిల్ వద్ద జరిగిన సభలో మాట్లాడిన అనుచిత వ్యాఖలే ఈఉద్రిక్తత ఏర్పడటానికి కారణమైంది.


2లో..

## కలెక్టర్‌పై ఎంపిపి అనుచిత వ్యాఖలు?



**వరంగల్, ప్రభాతవార్త ప్రతినిధి:** మండల అభివృద్ధికై పాటుపాడాల్సిన అధికార పార్టీ ఎంపిపి ఏకంగా జిల్లా కలెక్టర్‌పైనే చేసిన అనుచిత వ్యాఖలపై మండలంలో చర్చ కొనసాగుతుంది. ఇటీవల కాలంలోనే చెన్నారావుపేట ఎంపిపి బాదావత్ విజేందర్‌ను వివాదాలు వెంటాడుతుండగా తాజాగా మరో వివాదం వెలుగు చూస్తుంది.

ఎంపిడివో కార్యాలయం కేంద్రంగా కమీషన్ల దందా
పోలీస్‌స్టేషన్‌పై తిట్ల పురాణం
ఎంపిపిపై చర్యలు తీసుకోవాలని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు విజ్ఞప్తి
కాంట్రాక్ట్ సూపర్‌వైజర్‌తో మాట్లాడిన ఆడియో వైరల్
కమీషన్ల దందాలో పలువురు పాత్రికేయులు...?
మండల అభివృద్ధికి అడ్డుపడుతున్న ఎంపిపి

2లో..

## తల్లిదండ్రుల శ్రద్ధతోనే పిల్లల భవిష్యత్‌కు బంగారు బాట


16లో..
మంత్రి కొప్పుల ఈశ్వర్

# ఎమ్మెల్యేపై అనుచితవ్యాఖలతో మానుకోటలో ఉద్రిక్తత



(మొదటి పేజీ తరువాయి..)

షర్మిలను ఇటీవల ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కొజ్జా అన్నాడని ఒక మహిళనైన నన్ను ఇలా అనడం ఏమిటని ప్రశ్నించి అసలు కొజ్జా ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌యే అని ఆసభలో అనడంతో ఒక్కసారిగా పరిస్థితి ఉత్కంటంగా మారింది. ఇంకా ఆంద్రావాళ్లకు ఇక్కడ ఏమి పని అన్నాడట. ఈ మహానుబావుడు సాక్షాత్తు కలెక్టర్ చేయినే పట్టుకున్నాడట కాని ఎమ్మెల్యే బార్య ఆంద్రాకు చెందిన ఆమెను పెండ్లి చేసుకున్నాడు. నీబార్యకు విడాకులు ఇస్తావా అని ప్రశ్నించింది. అర్దంపర్దంలేని మాటలు మాట్లాడం మానుకోవాలని ఎవ్వడ్రా కొజ్జా నీవే కొజ్జావని తీవ్రస్థాయిలో ఆరోపించడం, ఇదేసమయంలో శంకర్‌నాయక్ గిరిజనుల భూములు కబ్జాచేశాడని చెరువులు శిఖం భూములను ఆక్రమించుకున్నాడని బారి అవినీతికి తెరలేపి నెలవారిగా వసూళ్లదందా చేస్తున్నాడని, తీవ్రపదజాలంను ఉపయోగించింది. కాని సభ సజావుగానే సాగింది. సాయంత్రం తిరిగిపాదయాత్ర డోర్నకల్ వైపుగా వెళ్లుతున్నది అయితే శనివారం రాత్రి బేతోలు సలార్‌తండా మద్యలో బసచెయ్యడం ఇదే సమయంలో బిఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు ఆదివారం ఉదయం అన్ని మండలాలనుండి బారిగా తరలి వచ్చి షర్మిల బసచేసిన ప్రాంతానికి వచ్చి జాతీయరహదారిపై ఆందోళనలు నిరసనలు ఫ్లెక్సీల దగ్దం చేశారు. సభ సమయంలో ఎలాంటి అలజడి లేకపోవడంతో యాత్రకు ఇబ్బంది ఉండదు అనుకున్నప్పటికి కార్యకర్తలు అందరూ ఉదయమే చేరుకోవండతో పరిస్థితి చేయిదాటి పోకుండా పోలీసులు షర్మిల బసచేసిన ప్రాంతంలో బందోబస్తు బారిగానే ఏర్పాటు చేశారు. పోలీసులకు అందోళనకారులకు మద్య తోపులాట చోటుచేసుకుంది. షర్మిల శంకర్‌నాయక్‌కు, శంకర్‌నాయక్‌బార్యకు క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. క్షమాపణ చెప్పేదాక ఇక్కడి నుండి కదలనివ్వమని రహదారిపైననే బైఠాయించారు. ఎమ్మెల్యేపై షర్మిల అనుచిత వ్యాఖలు చెయ్యడంతో బిఆర్‌ఎస్ పార్టీ మండల అద్యక్షుడు అశోక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. షర్మిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుతోపాటు పాదయాత్రను రద్దుచేశారు. ఆపై అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించారు. ఇటీవలనే నర్స ంపేటలో అక్కడి ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖలు చెయ్యడంతో పాదయాత్ర రద్దుచేసిన విషయం వితమే మరల మహబూబాబాద్ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖలు చెయ్యడంతో రెండవసారి కూడా పాదయాత్రరద్దు ఆపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసునమోదు చేశారు.

## షర్మిల తీరుపట్ల సీతామహలక్ష్మి ఆగ్రహం

షర్మిల ఒకమహిళ అయి ఉండి తోటి మహిళపట్ల మాట్లాడిన తీరుపట్ల అసహ్యం వేస్తుందని. ఎమ్మెల్యే బార్య డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. దర్నాలో పాల్గోన్న సందర్బంలో అమె మాట్లాడుతూ తాను సమాజంలో గౌరవ ప్రదమైన వృతితో ఉన్నాను. నోటికిఏది వస్తే అది మాట్లాడం నీ సంస్కృతి కావచ్చు నాది కాదు హిందూ సాంప్రదాయాలపై ఏమైనా అవగహన ఉందా అని ప్రశ్నించింది. తాను నెల్లూరులో పుట్టానని చెప్పావు నేను ఎక్కడ జన్మించిందో కూడా తెలియకుండా మాట్లాడిన నీతీరు చూస్తేనే నీకుఎంత అవగహన ఉందో అర్థం అవుతుంది. మానుకోట అబివృద్ధి కండ్లతో చూడు లేదంటే ప్రజలను అడుగుతే తెలుస్తుంది. వ్యక్తిగతంగా నీవు నాపై మాట్లాడిన మాటలకు నీ విజ్ఞతకే వదిలివేస్తున్నాని అన్నారు.



# కలెక్టర్‌పై ఎంపిపి అనుచిత వ్యాఖిలు...?

(మొదటి పేజీ తరువాయి..)

గౌరవమైన వృత్తిలో ఉన్నటువంటి ఎంపిపి కొద్ది రోజుల క్రితమే తన కార్యాలయం కేంద్రంగానే సెటిల్మెంట్ దందా కొనాసగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సదరు వ్యక్తులు కొద్ది రోజుల క్రితమే పైప్ లైన్, కేబుల్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే వీటితో పాటు వివిధ గ్రామాలు గిరిజన తండాల్లో వీదిలైట్లు భిగిస్తున్నారు. కాగా కాగా మండల పరిషత్ కార్యాలయం వద్ద పనులు చేపడుతున్న నిర్వాహకులను సదరు ఎంపిపి అడ్డగించినట్లు తెలుస్తోంది. తన అనుమతి లేకుండా పైప్‌లైన్ వీది దీపాలు ఎలా ఏర్పాటు చేస్తారంటూ ఎంపిపి వారిని తీవ్రంగా మందలించినట్లు సమాచారం. ఇందుకు నివ్వెర పోయిన సదరు కాంట్రాక్టర్లు ప్రభుత్వ అనుమతితో పనులు చేస్తుంటే ఇలా అడ్డుకోవడం ఏమిటని ఆశ్చర్యపోయారు. దీనిపై వారు పోలీస్టేషన్‌కు సంప్రదించినట్లు తెలుస్తోంది. కాంట్రాక్టు వెండర్ కలువని పక్షంలో ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రతిలైటును పీకిస్తానని సూపర్‌వైజర్‌ను బెదిరిస్తున్న ఆడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతుంది. గ్రామాల్లో వీది దీపాలు ఏర్పాటు చేయాలంటే కచ్చితంగా ముడుపులు ముట్టచెప్పాలని బెదిరిస్తున్న ఆడియో పెను సంచలనం సృష్టిస్తుంది.

### కార్యాలయం కేంద్రంగా కమీషన్ల దందా...

కాగా ప్రజల చేత ఎన్నుకోబడినటువంటి సదరు ఎంపిపి తన మండల పరిషత్ కార్యాలయం కేంద్రంగానే సెటిల్మెంట్ల దందా కొనసాగిస్తున్నారు. వీది దీపాలు, కేబుల్ లైన్ల ఏర్పాటు జరిగిన వివాదంలో ఎంపిపి ఏకంగా జిల్లా కలెక్టర్‌పైనే అనుచిత వాఖ్యలు చేసినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఇందుకు సంబందించిన ఆడియోలు వెలుగు చూస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఓ మండలానికి పరిమితమైన ఎంపిపి కలెక్టర్‌పై చేసిన వాఖ్యలను పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

### ఎంపిపికి నోటి దురుసు ఎక్కువే...

ఎంపిపి స్థానంలో ఉన్న ప్రజాప్రతినిధి మర్యాదపూర్వకంగా వ్యవహరించడం లేదు. తన మాట శైలిని మార్చుకోవాలని పలువురు ఆయనకు సూచించినప్పటికి మాట దురుసుతో వ్యవహరిస్తున్నారు. ఇటీవల కాంట్రాక్టర్‌ను బెదిరిస్తున్న ఆడియోలో పలువురు జిల్లా అధికారులపై నోరు జారినట్లు తెలిసి కనీస స్థాయిని మార్చిన ఇష్టా రీతిన అధికారులపై బూతు పురాణం చదువుతున్న ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎంపిడివో నుంచి జిల్లా స్థాయి అధికారుల పట్ల అనుచిత వాఖ్యలు చేస్తున్న ఆడియో సంచలనం రేపుతుంది. గతంలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన వీది దీపాలను ఏమ్ చేయాలో ఉన్నతాధికారులు చెప్పడం లేదని వారి పట్ల ఎంపిపి అనుచితంగా మాట్లాడారు. సర్పంచ్‌లకు బాద ఇతనికి ఏమిటో తెలియడం లేదు. గ్రామాల్లో ఏర్పాటు చేసే వీధి దీపాలకు ఆయనకు ఎలాంటి సంబందం లేకున్నా బెదిరిస్తున్నాడు.

### పలువురు పాత్రికేయుల మద్దతు....

కాగా ఎంపిపి వ్యవహరిస్తున్న తీరు సెటిల్మెంట్ల దందాకు మండలానికి చెందిన పలువురు పాత్రికేయుల కమీషన్ల దందాకు మండలానికి చెందిన పలువురు పాత్రికేయుల సంపూర్ణ సహకారం ఉన్నట్లు తెలుస్తోంది. వీరి మధ్య ఉన్న వ్యవహారంపై ఏకంగా మండల ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. సమస్యలను ఎత్తి చూపాల్సిన వారు ఎంపిపికి మద్దతు ఇవ్వడాన్ని పలువురు ఆక్షేపిస్తున్నారు. ఇటీవలి కాలంలో తన కార్యాలయంలోనే వారి సమక్షంలోనే ఈ దందా కొనసాగుతున్నట్లు ఆరోపిస్తున్నారు.

### కలెక్టర్‌పై దుర్భాషలాడిన చర్యలు తీసుకోరా..?

వీది దీపాల వ్యవహారంలో మండల అధికారులతో పాటు జిల్లా స్థాయి అధికారులతో కూడా నోరు జారాడు. తన హోదాను అధికారులపై అనుచిత వాఖ్యలు చేసిన ఎంపిపిపై మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన నూతన గ్రామపంచాయతీ అభివృద్ధికి అడ్డుపడుతున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. జిల్లా అధికారులను తిట్టిన వ్యక్తి సామాన్య ప్రజలపై ఎలాంటి దురుసుతనంతో ప్రవర్తిస్తుంటాడో అర్థం అవుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎంపిపిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు విశేష స్పందన లభిస్తోంది

## ఆదరిస్తున్న ఖమ్మం జిల్లా ప్రజలు

ఖమ్మం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

భారతీయ రైల్వే యొక్క అత్యంత ప్రతిష్టాత్మక రైలు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును 15జనవరి సికింద్రాబాద్, విశాఖపట్నం మధ్య ప్రవేశపెట్టారు. ఈ నెల వ్యవధిలో రైలు వినియోగదారుల నుండి ఉత్సాహభరితమైన స్పందన పొందింది. ఈ రైలు 4మధ్యంతర స్టేషన్లు అనగా వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రిలలో ఆగుతుంది. ఈ మధ్యంతర స్టేషన్లలో కూడా ప్రయాణీకుల నుంచి మంచి ఆదరణ, చాలా ఆశాజనకమైన స్పందన లభిస్తోంది. తెలంగాణలో ఖమ్మం చాలా ముఖ్యమైన నగరం, పగటిపూట ఈ ప్రీమియం ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు మంచి ప్రయాణ సౌకర్యం లభించింది. ఖమ్మం నుంచి వరంగల్, సికింద్రాబాద్‌కు 1,182 మంది ప్రయాణీకులు ప్రయాణజంచగా, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం వైపు మరో 2,768మంది ప్రయాణీకులు ఏ రైలు ద్వారా ప్రయాణించారు. మరో వైపు విశాఖపట్నం వైపు నుంచి 1,274మంది ప్రయాణీకులు ఖమ్మం స్టేషన్‌కు రాగా, మరో 1,806మంది సికింద్రాబాద్ వైపు నుంచి ఖమ్మం వరకు ఈ వందే భారత్ రైలులో ప్రయాణీకచారు. మరో మాటలో చెప్పాలంటే, ఖమ్మం స్టేషన్ నుండి ప్రతి రోజు సగటున 95 మంది వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఎక్కుతున్నారు. మరో 106మంది ప్రయాణీకులు ఖమ్మం స్టేషన్‌లో ప్రతిరోజు ఈ రైలు ద్వారా దిగుతున్నారు. ఈ ప్రతిష్టాత్మక రైలును ప్రవేశపెట్టేనప్పటి నుండి, రైలు ప్రయాణీకకుల నుండి విశేష ఆదరణ లభిస్తోంది. ఇరువైపులా '(సికింద్రాబాద్ నుండి విశాఖ, విశాఖ నుండి సికింద్రాబాద్)కు పూర్తి సామర్ధ్యంతో నడుస్తుంది. 16 జనవరి 2023న రైలు సర్వీసును ప్రవేశపెట్టనప్పటి నుండి రైలు రెండు దిశలలో దాదాపు 140శాతం సగటు ఆక్యుపెన్సీ (ప్రయాణీకులు కూర్చునే సీట్ల సామరర్ధ్యం) తో నడుస్తోంది. ఖమ్మం నుండి రైలు ప్రయానీకులు కూడా ఈ సెమీ హై స్పీడ్ రైలులో ప్రయాణించడానికి ఆసక్తిని కనబరుస్తున్నారు. ప్రయాణీకుల నుండి అందిన స్పందన చాలా సంతృప్తికరంగా ఉంది. ఈ సందర్బంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ.... వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అందిస్తున్న వేగం, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఖమ్మం, చుట్టుపక్కల ప్రాంతాల రైలు ప్రయాణీకులకు అలాగే రెండు మార్గాలలో రైలు సేవలను ఇష్టపడే రీతుల్లో ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఒకటిగా నిరూపించబడింది. ఈ రైలు అన్ని విధాలుగా ప్రపంచ స్ధాయి సౌకార్యలను కలిగి ఉండి రైలు ప్రయానీకుల యొక్క ఆకాంక్షలను తీర్చగలిగింది.

**– వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విశిష్టతలు....**

ప్రయాణాన్ని మరీంత సౌలభ్యంగా, సౌకర్యవంతంగా చేయడానికి ఆధునిక సౌకర్యాలతో సమకూర్చబడింది. అమర్చబడింది. జీపీఎస్ అధారిత ప్రయాణీకుల సమాచార వ్యవస్తతో (ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టం) ప్రారంభించబడింది. ఆటోమెటిక్ స్లైడింగ్ డోర్లను కలిగిఉంది. ప్రతి కోట్‌లో రిక్లైనర్ రసీట్లు, ఎగ్జిక్యూటీవ్ క్లాస్లోసీట్లు (180డిగ్రిలో) తిరిగే అదనపు సౌకర్యం. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ అలారంబటన్, ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్లు, సౌకర్యవంతమైన, సురక్షితమేన ప్రయాణం కోసం అన్ని కోచ్‌ల్లో సీసీ టీవీ కెమెరాలను అమర్చారు. అదనంగా కోచ్‌ల వెలువల ప్లాట్ఫారమ్ వైపు కూడా కెమెరాలు ఏర్పాటు చేశారు. అన్ని కోచ్‌ల మధ్య రాకపోకలకు సులభతరంగా ఉండేందుకు మూసివేసిన గ్యాంగ్వేలతో ఏర్పాటు, అన్ని ఎలక్ట్రికల్ క్యూబికల్స్, టాయిలెట్లలో మెరుగైన అగ్నిమాపక భద్రత ప్రమాణాలు, టచ్ ఫ్రీ సౌకర్యాలతో ఆధునిక బయో వాక్యూమ్ టాయిలెట్లు, ప్రయాణీకులు సమాచారం, ఇన్ఫోటైన్మెంటును వ్యాప్తి చేయడానికి ప్రతి కోచ్‌లో పెద్దసైజు (32) డిస్ప్లేయూనిట్లు, ప్రతి కోచ్‌లో 4అత్యవసర విండోలు అమర్చబడి ఉంటాయి. ఆటోమెటిక్ రైలు రక్షణ వ్యవస్థ కవచ్ యొక్క ఆధునాతన భద్రత అమర్చబడింది.

**– వందే బారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయోజనాలు....**

వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన, అనుకూలమైన పగటిపూట ప్రయాణ సౌకర్యం, మొట్టమొదటిసారిగా ఆకర్షవంతంగా రూపొందించబడిన, పూర్తిగా ఏసీ సర్వీస్, రైలు వినియోగదారులకు మెరుగైన అనుభూతితో కూడిన ప్రయాణ సౌకర్యం, ఆదివారం మినహా వారంలో 6రోజులు పగటి వేళ నడుస్తుంది. ఇతర రవాణా మార్గాలతో ప్రయాణ సమయాన్ని పోల్చితే ఇది అతి తక్కువ ప్రయాణ సమయం.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**పాలకుర్తి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :** జాతర పరిసర ప్రాంతాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని జాతర పరిసర ప్రాంతాల్లోని దుకాణాలను అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శివపార్వతుల కల్యాణం,



జాతర ఘనంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జాతర జరుగుతున్న దేవాలయ ప్రాంగణం చుట్టు ముట్టు పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి ప్రతీ షాపుకు పాదయాత్ర చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తచెదారం ఉన్న షాపుకు ఫైన్ వేస్తూ భక్తులతో కాలినడకన తిరిగారు. రోడ్లపై చెత్తచెదారాలు వేయవద్దని, జాతరకు వచ్చిన భక్తులకు పిలుపునిచ్చారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని వ్యాపరస్తులకు, ప్రజలకు జరిమాన విధించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీచేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి





**పాలకుర్తి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎస్‌ఐ టి.శ్రీకాంత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చెరువుకొమ్ము తండాకు చెందిన ధరావత్ వెంకన్న(18), ధరావత్ అనిల్(20) పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దర్శనం చేసుకున్నారని తెలిపారు. అనంతరం తిరుగుప్రయాణంలో వెళ్లుతుండగా మండలకేంద్రంలోని దర్దెపల్లి రోడ్ పెట్రోల్‌బంక్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వెంకన్న, అనిల్‌కు తీవ్రగాయాలు అయ్యాయన్నారు. సంఘటన స్థలం నుంచి వారిని జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించడంతో మార్గమధ్యంలో అనిల్ మృతిచెందాడని, వెంకన్నకు మెరుగైన చికిత్సకోసం వరంగల్‌కు తరలించడంతో చికిత్సపొందుతూ వెంకన్న మృతిచెందినట్లు తెలిపారు. మృతుడు వెంకన్న తండ్రి బధ్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# తెలంగాణ వచ్చాకే గిరిజనులకు గౌరవం

**-గిరిజన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు -హైదరాబాద్‌లో ఆత్మగౌరవ భవనాలు**

**-గ్రామ పంచాయతీలుగా తండాలు, గూడాలు-రోడ్లు, విద్యుత్, మౌళిక వసతులు -పాలకుర్తిలో రూ. 2కోట్లతో ఆత్మ గౌరవ భవనం**

**-ఎకరం స్థలంలో సేవాలాల్ గుడి, ఫంక్షన్‌హాల్ - బంజార ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఎర్రబెల్లి, ప్రభుత్వ చీఫ్‌విప్**

**హన్మకొండ- ప్రభాతవార్త ప్రతినిధి**

తెలంగాణ వచ్చాకే గిరిజనులకు గౌరవం పెరిగిందని సీఎం కేసీఆర్ వారి జనాభాకు అనుగుణంగా రిజర్వేష్లు ఇచ్చారని హైదరాబాద్‌లో ఆత్మ గౌరవ భవనాలు నిర్మిస్తున్నారు. గ్రామపంచాయతీలుగా, తండాలు గూడాలు ఏర్పడ్డాయి. రోడ్లు, విద్యుత్, మౌళిక వసతులు అన్ని విధాలుగా తండాలు, గూడాలు బాగుపడ్డాయని రాష్ట్ర రాష్ట్రపంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌లు అన్నారు. వరంగల్- హన్మకొండలో బంజార ఆత్మీయ సమ్మేళనం, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌లు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాలను, ఆదివాసీ గూడాలను గ్రామపంచాయతీల ఏర్పాటు భవన నిర్మాణాల మంజూరు, 2014లో తెలంగాణ రాష్ట్ర ప్రగతి రథాన్ని సారథ్యం వహించిన ముఖ్యమంత్రి గిరిజనుల సమగ్ర అభివృద్ధికి, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వాటి ఫలాలను, గిరిజనుల అనుభవంలోకి తీసుకొచ్చారు. రాష్ట్రంలో 500 జనాభ దాటిన 2471 గిరిజన తండాలను, ఆదివాసీ గూడలను గ్రామ పంచాయతీలుగా మార్చి మా గూడెంలో మా రాజ్యం, మా తండాలో మా పాలన కావాలనే గిరిజన ఆదివాసీ బిడ్డల దశాబ్దాల కలను సాకారం చేశారు. దీంతో ప్రస్తుతం మొత్తం 3146 గిరిజన గ్రామపంచాయతీలు రాష్ట్రంలో ఏర్పడ్డాయి. గ్రామపంచాయతీల ఏర్పాటుతోనే ఆగకుండా వాటి అన్నిటికి పరిపాలన భవన నిర్మాణాలకు ఒక్కో భవనానికి 20లక్షల



రూపాయల చొప్పున 600 కోట్ల నిధులతో మంజూరి ఇవ్వడం జరిగిందన్నారు.

**బీటీ రోడ్ల మంజూరు....**

రోడ్డు కనెక్టివిటి లేని గిరిజన ఆవాసాలకు బీటీ రోడ్ల మంజూరు, మారుమూల గిరిజన ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటిని నుండి ఇప్పటి వరకు 1682 గిరిజన ఆవాసాలకు, 1276 కోట్లు వెచ్చించి బీటీ లింక్ రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. రోడ్డు కనెక్టివిటీ లేని 72 నియోజకవర్గాల్లో 2090 గిరిజన ఆవాసాలకు ఈ సంవత్సరం బడ్జెట్ నుంచి 1500 కోట్ల నిధులతో బీటీ రోడ్లు నిర్మించేందుకు మంజూరి ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు తెలంగాణలో గిరిజన ప్రాంతాల్లో రోడ్ల సౌకర్యం కల్పించడానికి చేసిన మొత్తం ఖర్చు 1276 కోట్ల కంటే ఈ ఒక్క సంవత్సరంలోనే 1500 కోట్లు మంజూరి చేయడం చారిత్రాత్మకమన్నారు.

**గిరిజన ఆవాసాలకు త్రిఫేజ్ విద్యుత్....**

రాష్ట్ర ప్రభుత్వం 3467 గిరిజన ఆవాసాలకు 221 కోట్లు ఖర్చు చేసి త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. దీని ద్వారా 2.4లక్షల ఎకరాల భూ విస్తీర్ణానికి విద్యుత్ సౌకర్యం ఏర్పడి పేద, గిరిజన రైతులకు లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. 2023-24 బడ్జెట్‌లో మిగిలిన పనిని పూర్తి చేయడానికి 65



కోట్ల రూపాయల నిధులను పొందు పరచడం జరిగింది. 1 లక్ష 1వెయ్యి గిరిజన కుటుంబాలకు 101 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ అందించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు దీని కోసం 192 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు.

**గిరిజన విద్య..**

గిరిజన విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 322 ఆశ్రమ పాఠశాలల ద్వారా 88233 మంది పిల్లలకు పాఠశాల విద్యను, వసతిని అందిస్తుందన్నారు. 183 ప్రీ మెట్రిక్ హాస్టల్స్ ద్వారా 19782 మంది విద్యార్థులకు ఉచిత వసతి, బోర్డింగ్ యూనిఫారాలు, కాస్మొటిక్ ఇతర వస్తువులు అందజేయబడుతున్నాయన్నారు. 163 మెట్రిక్ హాస్టల్స్ ద్వారా 24896 మంది కళాశాల విద్యార్థులకు ఉచిత హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 1432 గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల ద్వారా 20238 మంది విద్యార్థులకు ప్రాథమిక విద్య అందజేయబడుతున్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘాల నాయకులు, ఉమ్మడి, జిల్లాలోని, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన లంబాడీలు పాల్గొన్నారు.

## గీతా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

కుల వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న గీతా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో గీతా కార్మికుల మోకు దెబ్బ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు సంఘం అధ్యక్షుడు బత్తిని వీరన్నగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తర తరాలుగా గీతా కార్మికులు కుల వృత్తిలోనే ఉన్నారన్నారు. అలాంటి వారు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఆర్థిక భరోసా ఇవ్వాలన్నారు. వీటితో పాటే ప్రతీ గీతాకార్మికుడికి ద్విచక్ర వాహనాలు మంజూరి చేయాలన్నారు. ప్రమాధవశత్తు చనిపోయిన కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వీటితో పాటే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో తాటి బోర్డు చైర్మన్ బీసీ కార్పొరేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరి బుర్ర వెంకటేషం జిల్లా అధ్యక్షులు గంప రాజేశ్వర్‌గౌడ్, కార్యదర్శి శీలం వెంకన్నగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దెల సాంబయ్య, మారగాని లింగయ్య, గందం రామస్వామి, కేశవులు, గందం బుచ్చిరాములు, వేముల ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**నల్లబెల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన పెంద్యాల రాజయ్య ఇటీవల తలపై చెట్టుకూలి మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పరామర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణించిన రాజయ్య టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా గుర్తించిన ఎమ్మెల్యే పెద్ది రెండు లక్షల రూపాయల భీమా ఉండటంతో భీమా డబ్బులు ఇప్పిస్తానని అదేవిధంగా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. వీరి వెంట పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి అశోక్, మాజీ సర్పంచ్ గన్నెబోయిన చేరాలు, యూత్ నాయకులు రాజు, మొగిళి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు ఆదివారం బియ్యం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కుండె అర్చన ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బుర్ర సుద ర్శన్‌గౌడ్, సర్పంచ్ లక్ష్మీ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి మొగిళి రమాదేవిల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి క్వింటా బియ్యాన్ని అందించారు. ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ మేడి వెంకన్న, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, దేవ్‌సింగ్, భూక్య రవీందర్, భద్రయ్య, మొర్రి కట్టయ్య, బండి రమేష్, బుర్ర యాకయ్య, మేర్గు నారాయణ, వీరస్వామి పాల్గొన్నారు.

# పరకాల వార్త

## కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

**- కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి దంపతులు**

*పరకాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



పరకాల పట్టణంలోని కుంకుమేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే చల్లా జ్యోతి ధర్మారెడ్డి దంపతులు తదితర ప్రజాప్రతినిధులు, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే, ఇతరులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కుంకుమేశ్వర స్వామి దేవాయంలో జరిగిన శివపార్వతుల కళ్యాణంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు కోమాళ్లపల్లి సంపత్‌కుమార్‌శర్మ వేదమంత్రాల నడుమ కళ్యాణం జరిపారు. కళ్యాణాన్ని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసే శివపార్వతుల కళ్యాణం చూసి తరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ కౌన్సిలర్లు ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత, బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యఓఉరాలు గంట కళావతి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజానికి ఆదర్శం శివాజి మహరాజ్

**- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

*పరకాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*



సమాజానికి చత్రపతి శివాజీ మహరాజ్ ఆదర్శ ప్రాయుడని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. చత్రపతి శివాజీ 393వ జయంతి సందర్భంగా పరకాల విలీన గ్రామం రాజిపేటలో ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి చత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శమని జాతి ఐక్యత కోసం పోరాడిన యోధుడు శివాజీ అని దేశ యువత అంత ఆయను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం రాజిపేట సీతారాంపురం వద్ద నూతనంగా ఏర్పాటు చేయబోయే శివాజీ జంక్షన్ పనులకు అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా శివాజీ విగ్రహ ప్రతిష్ట కోసం స్థలాన్ని పరిశీలించారు. రాజిపేట, సీతారాంపురం గ్రామాలల్లో పారిశుద్ద్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, నాయకులు, ఆరె కులస్తులు పాల్గొన్నారు.

## కష్టపడే తత్వం అంటేనే ఉత్తమ ఫలితాలు లభిస్తాయి

*ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :*

శ్రీనివాసనగరంలోని రెజొనేన్స్ ఎన్వియం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కొలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో ఖమ్మం 3వ టౌన్ సీఐ సర్వయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగించారు. కష్టపడి చదివినప్పుడే ఉన్నత ఫలితాలు లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ఫలితాలతో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు.

# దామెర చెరువు శిఖం... దోభి ఘాట్ మాయం!

**మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ ఏదీ?**

*పరకాల- ప్రభాతవార్త*

ఒకప్పుడు పరకాలకు శివారులో ఉండే దామెర చెరువు పట్టణ నడిబొడ్డులోకి వచ్చింది. దీంతో ఆ చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా సుందరీకరించాలని నిర్ణయించారు. దాంతో రూ.5 కోట్ల నిధులు కూడా మంజూరయ్యాయి. దామెర చెరువు కట్టపై మట్టి పోయించారు. అలాగే చెరువు శిఖంలోంచి రాజీపేట వరకు





బైపాస్ రోడ్డు వేశారు. ఆ రోడ్డు వేయడం ద్వారా 6.30 ఎకరాల శిఖం భూమిలో కేటాయించి దోభీ ఘాట్ నిర్మించారు. ప్రస్తుతం ఆ దోభీ ఘాట్ మాయమైపోయింది. అంతేకాకుండా ఆ రోడ్డు వెంట ఉన్న శిఖం భూమి కూడా ఆక్రమిత కబ్జాకు గురైందని పలువురు చేస్తున్నారు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం సుందరీకరణ లాంటి మాటలతో మోసం చేశారని వివిధ పార్టీలకు చెందిన ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారు. అలాగే దామెర చెరువులో బోటు సౌకర్యం ఏర్పాటు చేసి షికారు చేసే అవకాశం కోసం బోటు కూడా వచ్చింది. ప్రస్తుతం అది నిరూపయోగమైపోయింది. ఎలా ఉండగా ప్రస్తుతం దామెర చెరువులో నీరు లేక బురద గుంటలా మారిపోయింది. అందులో సాధారణ వాడుక బాషలో చెప్పుకునే రబ్బరు చెట్లు పెరిగి తుప్పలతో నిండిపోయింది. లక్షలాది రూపాయలు వెచ్చించిన లక్ష్యం నెరవేరని తీరు ఇది. అని పలువురు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం దామెర చెరువు ప్రాంతం చెత్త డంప్ యార్డుగా మారిపోయిందని పరకాల ప్రాంతవాసులు విమర్శిస్తున్నారు. దామెర చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్ది పర్యాటక ప్రాంతంగా వృత్తి చేయాలని సంకల్పం కలగానే మిగిలిపోయేలా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేపట్టిన మిని ట్యాంక్ బండ్ ఏర్పాటు సంకల్పానికి పరిపూర్ణత లభించకుండా మిగిలిపోయే పరిస్థితులు నెలకొన్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు విశేష స్పందన లభిస్తోంది

**ఆదరిస్తున్న ఖమ్మం జిల్లా ప్రజలు**

*ఖమ్మం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :*

భారతీయ రైల్వే యొక్క అత్యంత ప్రతిష్టాత్మక రైలు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును 15జనవరి సికింద్రాబాద్, విశాఖపట్నం మధ్య ప్రవేశపెట్టారు. ఈ నెల వ్యవధిలో రైలు వినియోగదారుల నుండి ఉత్సాహభరితమైన స్పందన పొందింది. ఈ రైలు 4మధ్యంతర స్టేషన్లు అనగా వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రిలలో ఆగుతుంది. ఈ మధ్యంతర స్టేషన్లలో కూడా ప్రయాణీకుల నుంచి మంచి ఆదరణ, చాలా ఆశాజనకమైన స్పందన లభిస్తోంది. తెలంగాణలో ఖమ్మం చాలా ముఖ్యమైన నగరం, పగటిపూట ఈ ప్రీమియం ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు మంచి ప్రయాణ సౌకర్యం లభించింది. ఖమ్మం నుంచి వరంగల్, సికింద్రాబాద్‌కు 1,182 మంది ప్రయాణీకులు ప్రయాణజంచగా, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం వైపు మరో 2,768మంది ప్రయాణీకులు ఏ రైలు ద్వారా ప్రయాణించారు. మరో వైపు విశాఖపట్నం వైపు నుంచి 1,274మంది ప్రయాణీకులు ఖమ్మం స్టేషన్‌కు రాగా, మరో 1,806మంది సికింద్రాబాద్ వైపు నుంచి ఖమ్మం వరకు ఈ వందే భారత్ రైలులో ప్రయాణీcచారు. మరో మాటలో చెప్పాలంటే, ఖమ్మం స్టేషన్ నుండి ప్రతి రోజు సగటున 95 మంది వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఎక్కుతున్నారు. మరో 106మంది ప్రయాణీకులు ఖమ్మం స్టేషన్‌లో ప్రతిరోజు ఈ రైలు ద్వారా దిగుతున్నారు. ఈ ప్రతిష్టాత్మక రైలును ప్రవేశపెట్టేనప్పటి నుండి, రైలు ప్రయాణీకకుల నుండి విశేష ఆదరణ లభిస్తోంది. ఇరువైపులా '(సికింద్రాబాద్ నుండి విశాఖ, విశాఖ నుండి సికింద్రాబాద్)కు పూర్తి సామర్థ్యంతో నడుస్తుంది.



16 జనవరి 2023న రైలు సర్వీసును ప్రవేశపెట్టనప్పటి నుండి రైలు రెండు దిశలలో దాదాపు 140శాతం సగటు ఆక్యుపెన్సీ (ప్రయాణీకులు కూర్చునే సీట్ల సామరర్థ్యం) తో నడుస్తోంది. ఖమ్మం నుండి రైలు ప్రయానీకులు కూడా ఈ సెమీ హై స్పీడ్ రైలులో



ప్రయాణించడానికి ఆసక్తిని కనబరుస్తున్నారు.



ప్రయాణీకుల నుండి అందిన స్పందన చాలా సంతృప్తికరంగా ఉంది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ.... వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అందిస్తున్న వేగం, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఖమ్మం, చుట్టుపక్కల ప్రాంతాల రైలు ప్రయాణీకులకు అలాగే రెండు మార్గాలలో రైలు సేవలను ఇష్టపడే రీతుల్లో ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఒకటిగా నిరూపించబడింది. ఈ రైలు అన్ని విధాలుగా ప్రపంచ స్థాయి సౌకార్యలను కలిగి ఉండి రైలు ప్రయానీకుల యొక్క ఆకాంక్షలను తీర్చగలిగింది.

**- వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విశిష్టతలు....**

ప్రయాణాన్ని మరింత సౌలభ్యంగా, సౌకర్యవంతంగా చేయడానికి ఆధునిక సౌకర్యాలతో నవీకరించబడింది. అమర్చబడింది. జీపీఎస్ అధారిత ప్రయాణీకుల సమాచార వ్యవస్తతతో (ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టం) ప్రారంభించబడింది. ఆటోమెటిక్ స్లైడింగ్ డోర్లను కలిగిఉంది. ప్రతి కోట్‌లో రిక్లైనర్ రసీట్లు, ఎగ్జిక్యూటీవ్ క్లాస్లోసీట్లు (180డిగ్రిలో) తిరిగే అదనపు సౌకర్యం. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ అలారంబటన్, ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్లు, సౌకర్యవంతమైన, సురక్షితమేన ప్రయాణం కోసం అన్ని కోచ్‌ల్లో సీసీ టీవీ కెమెరాలను అమర్చారు. అదనంగా కోచ్‌ల వెలువల ప్లాట్సారమ్ వైపు కూడా కెమెరాలు ఏర్పాటు చేశారు. అన్ని కోచ్‌ల మధ్య రాకపోకలకు సులభతరంగా ఉండేందుకు మూసివేసిన గ్యాంగ్వేలతో ఏర్పాటు, అన్ని ఎలక్ట్రికల్ క్యూబికల్స్, టాయిలెట్లలో మెరుగైన అగ్నిమాపక భద్రత ప్రమాణాలు, టచ్ ఫ్రీ సౌకర్యాలతో ఆధునిక బయో వాక్యూమ్ టాయిలెట్లు, ప్రయాణీకులు సమాచారం, ఇన్ఫోటైన్మెంటును వ్యాప్తి చేయడానికి ప్రతి కోచ్‌లో పెద్దసైజు (32) డిస్ప్లేయూనిట్లు, ప్రతి కోచ్‌లో 4అత్యవసర విండోలు అమర్చబడి ఉంటాయి. ఆటోమెటిక్ రైలు రక్షణ వ్యవస్థ కవచ్ యొక్క ఆధునాతన భద్రత అమర్చబడింది.

**- వందే బారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయోజనాలు....**

వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన, అనుకూలమైన పగటిపూట ప్రయాణ సౌకర్యం, మొట్టమొదటిసారిగా ఆకర్షవంతంగా రూపొందించబడిన, పూర్తిగా ఏసీ సర్వీస్, రైలు వినియోగదారులకు మెరుగైన అనుభూతితో కూడిన ప్రయాణ సౌకర్యం, ఆదివారం మినహా వారంలో 6రోజులు పగటి వేళ నడుస్తుంది. ఇతర రవాణా మార్గాలతో ప్రయాణ సమయాన్ని పోల్చితే ఇది అతి తక్కువ ప్రయాణ సమయం.

# హన్మకొండలో ఘనంగా చత్రపతి శివాజీమహారాజ్ జయంతి ఉత్సవాలు

ప్రభాతవార్త
ప్రతినిధి-హన్మకొండ

హన్మకొండ బాలసముద్రంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి ఉత్సవాలు ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హింగే శివాజీ అధ్య క్షతన ఆదివారం ఘనంగా జరి గాయి. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మల్లికాంబ మనో వికాస కేంద్రంలో మెంటల్లీ ఛాలెంజ్ పిల్లలకు ఉదయం అల్పాహారం అందించారు. అనంతరం సంఘ భవనంలో ఛత్రపతి శివాజీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం రాష్ట్ర రైతు ఋణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న మాట్లాడుతూ మహారాష్ట్రలో సాధారణ కుటుంబంలో పుట్టిన శివాజీ స్వశక్తితో ఒక రాజ్యాన్ని స్థాపించి దేశంలోని బహుజనుల చీకటి బతుకుల్లో దారి దివిటీ అయినాడు. స్వరాజ్యాంలో రైతులు, స్త్రీలు, అప్పృశ్యులు, గిరిజనులు, సబ్బండ వర్గాలను భాగస్వామ్యం చేసి బహుజన నిర్మాణం ఎలా ఉండాలో శివాజీ పాలన నేటి పాల కులకు ఆదర్శం, ఆయన మార్గం అనుసరణీయం అన్నారు. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి విశాజీ మాట్లాడుతూ రాజులు పోయారు, రాజ్యాలు విఛ్ఛిన్నమయ్యాయి కాని శివాజీ లాంటి బహుజన పాలకుని కీర్తి ప్రపంచానికి ఒక నశించని వారసత్వంగా మిగిలి పోయింది. వియత్నాం వంటి దేశం ఛత్రపతి స్ఫూర్తితో యుద్ధంలో విజయం సాదించిందిఅని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి భలేరావు మనోహర్ రావు, ఉపాధ్యక్షులు జెండా రాజేష్, దుమాల సుధాకర్, కోలే దామోదర్, నర్సింగ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వజ్ర కిషన్ రావు, ఉపాధ్యక్షులు కొల్లూరి కండె రావు, ముఖ్య సలహాదారులు పేర్వాల లింగమూర్తి, వాడికారి బాబురావు, గురుజాల నిరంజన్, లోనె దీపక్ జి, కుడ్ల మనోహర్, సిరిసే చనందర్ రావు, తుమ్మణపల్లి రామేశ్వర్ రావు, సిందే శ్రీనివాస్, విద్యా వంతుల వేదిక అధ్యక్షులు మోటే చిరంజీవి, మండల అధ్యక్షులు అడగాని శివాజీ, వాడికారి రాజు, శంకర్ రావు, మహిళ నాయకురాళ్లు పేర్వారం విజయలక్ష్మి, గడ్డే శ్రీలత తదితరులు




# గిరిజనుల అభివృద్ధికై కేసిఆర్ ప్రభుత్వం కృషి

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

గిరిజనుల అభివృద్ధికై ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని బంజారా ఆత్మీయ సమ్మేళనంలో మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌లు డైరి, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా గిరిజను అభివృద్ధికై కృషి చేస్తున్నారని తెలుపుతూ వారి అభ్యున్నతికై ఎల్లవేళలా అండగా ఉంటామని వారికి ఏ సమస్య వచ్చినా ముందుండి కోట్లాడుతామని తెలుపుతూ సేవాలాల్ చిత్రపటానికి నివాళ్లర్పించి గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాంనాయక్, ఇతర బంజార నాయకులు పాల్గొన్నారు.

# డిబీఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**-డీబీఎఫ్ ర్ట్రాష కార్యదర్శి చుందచు రాజేందర్**

ప్రభాతవార్తప్రతినిధి-
హన్మకొండ:

భారత రాజ్యాంగం వర్సెస్ మనుస్మృతి అనే అంశంపై హైదరా బాద్‌లో నిర్వహించిన కార్య క్రమం లో భాగంగా హాజరైన దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీ య కార్యదర్శి పి. శంకర్, డిబిఎఫ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి పులి కల్పనతో పాటు దళిత బహుజన సంఘాల నాయకులైన డా. జిలకర శ్రీనివాస్, టి. రమేష్, కోలా జనార ్ధన్‌గౌడ్, కవి గాయకుడు జయరాజు లతో పాటు తదితర నాయకులు అక్రమ అరెస్టులను ఖండిస్తున్నా మని, వారిని వెంటనే విడదల చేయాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని దళిత బహుజన ఫ్రంట్ డీబెఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ డి మాండ్ చేశారు. ఆదివారం హన్మ కొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించు కున్న తెలంగా ణలో అక్రమ అరెస్టు లతో ఉద్య మాల అణిచివేయ డం తగద న్నారు. భారత రాజ్యాంగాన్ని మను వాధుల చేతుల్లో నుంచి విముక్తి చేసి భారత రాజ్యాంగాన్ని రక్షించు కోవాలన్నారు. మనిషిని, మనిషిగా



చూడని మను ధర్మ శాస్త్రాన్ని మట్టిలో కలిపేందుకు బాబా సాహె బ్ అంబేద్కర్ బాటలో పయ నించే ందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు. బావ ప్రకటన స్వేచ్ఛను హరించడం సరైందని కాదన్నారు. అరెస్టు చేసిన నాయకులకు వెంటనే బేషరతుగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని పోలీస్ యంత్రా ంగాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో డీబీఎఫ్ జిల్లా అధ్య క్షులు మాదాసి సురేష్, జిల్లా కార్య దర్శి చుంచు నరేష్, రాజు, కృష్ణ, క్రాంతి ప్రసంగి తదితరులు పాల్గొన్నారు.

# కడియం కృష్ణయ్య దశదిన కర్మలో పాల్గొన్న మంత్రి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

మాజీ డిప్యూటి సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నయ్య కడియం కృష్ణయ్య చనిపోగా వారి దశదిన కర్మకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫఋా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

ఎమ్మెల్యే సాయన్నకు నివాళ్లర్పించిన మంత్రి ఎర్రబెల్లి....

సికింద్రబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జీ.సాయన్న మృతదేహానికి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పూలమాల వేసినివాళ్లర్పించారు. సాయన్న ఆకస్మిక మరణం పట్ల మంత్రి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబఆనికి ప్రగాడ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్ధించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# మేదరి కులాన్ని బీసీ నుండి ఎస్సీ జాబితాలో చేర్చాలి

నర్సంపేట, ఫిబ్రవరి 19,
ప్రభాతవార్త

భారత దేశంలో 27 రాష్ట్రాలలో గల మేదరి కులాన్ని ఎస్సీ జాబితాలోకి చేర్చడం జరిగిందని ఒక్క తెలంగానలో మాత్రం బీసీ ఏలో ఉండటం దురదృష్టకరమని మేదరి కులాన్ని బీసీ నుండి తొలగించి ఎస్సీ జాబితాలో చేర్చాలని మేదరి సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు శేర్ల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క తెలంగాణలో మాత్రం బీసీలో ఉంది. కావునా తెలంగాణలో కూడా మేదరులు అనాధిగా తాతలు తండ్రుల కాలం నుండి ప్రకృతి ప్రసాదించిన వెదురు బొగులనే ప్రధాన వనరుగా ఉపయోగించి చాటలు, బుట్టలు, తడకలు, మొదలైన వస్తువులను తయారు చేస్తూ జీవిస్తున్న మేదరి కులస్తులపై ఉమ్మడి ఆంధ్రప్రదేష్‌లో ఆంథ్రోఫాలజీ సర్వే ఆఫ్ ఇండియా డిల్లీ మైసూరు వారు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, కోయగూడెం, తెలంగాణలో ఉత్తర తెలంగాణ జిల్లాలో ఉన్న మేదరి కులస్తుల జీవన



స్థితి గతులపై ఆంథ్రోఫాలజీ సర్వే చేశారు. ఈ సర్వే రిపోర్టును అప్పటి ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ డిపార్ట్‌మెంట్ పంపడం జరిగింది. ఈ సర్వే ఆధరంగా 2012 సంవత్సరంలో కర్ణాటకలో ఉన్న మేడి కులాన్ని ఎస్సీలోకి చేర్చడం జరిగిందని కావున తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో 11 కులా లను ఎస్సీ జాబితాలోకి చేర్చడానికి అసెంబ్లీఓల తీర్మానం చేసి కేంద్రా నికి పంపిన విధంగా తెలంగాణలో మేదరి కులాన్ని కూడా ఎస్టీ జాబితాలోకి చేర్చడం కోసం అందుకు అను గుణంగా తెల ంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మా నం చేసి కేంద్రానికి పంపించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

నల్లబెల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి జలేందర్ ఇటీవల మృతి చెందడంతో ఆ మృతుని చిన్ననాటి స్నేహితులు ఆ కుటుంబానికి ఆదివారం 23300 రూపాయలు ఆర్ధిక సహాయాన్ని అందజేయడంతో పాటు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తన స్నేహితుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని 2002-2003 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు పేర్కొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 19,
ప్రభాతవార్త

బీసీలకు 52 శాతం రిజర్వేషన్‌ను పెంచాలని బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చలపర్తి, రేకంపల్లి, శివాజీనగర్, తొగర్రాయి గ్రామాల్లో ఆదివారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు జనగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి ఒంటి రాములు, రాజుగౌడ్, రాంబాబు, రమేష్‌గౌడ్,



రాజు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘంలో సాంబరెడ్డి సేవలు చిరస్మరణీయం

**సంతాప సభలో నర్సంపేట**

**ఎమ్మెల్యే పెద్ది**

చెన్నారావుపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

సుదీర్ఘ కాలం సహకార సంఘంలో కొనసాగిన రాదారపు సాంబరెడ్డి సేవలు చిరస్మరణీయమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సొసైటి మాజీ చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ సాంబరెడ్డి ఇటీవలే గుండె నొప్పితో అకస్మాత్తుగా మృతిచెందిన విషయం తెలిసిందే. మాజీ చైర్మన్ సంతాప సభ చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఆదివారం నిర్వహించారు. సొసైటి చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అంతకు ముందు పలువురు డైరెక్టర్లు, రైతులు ప్రజాప్రతినిధులు, అభిమానులు, మాట్లాడి సాంబరెడ్డితో ఉన్నటు వంటి అనుబంధాన్ని ఆయన చేసిన కృషిని, సేవలను కొనియాడారు.

**సాంబరెడ్డి జ్ఞాపకార్థం ఫంక్షన్‌హాల్....**

ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. సాంబరెడ్డితో తనకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. సహకార సంఘంలో ఉద్యోగిగా చేరిన సాంబరెడ్డి పదవీ విరమణ అనంతరం ఇదే సొసైటి చైర్మన్‌గా పనిచేశారన్నారు. స్వార్థ ప్రయోజనాలు విడనాడి కేవలం సహకార సంఘం అభివృద్ధికి కృషి చేశాడన్నారు. ఆయన లేని లోటు ఎప్పటికి తీర్చలేమన్నారు. అతని మరణానికి ముందు తాను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు. సహకార సంఘంలోనే అత్యున్నత పదవి లభించే అవకాశం వచ్చిందన్నారు.



ఇంతలోనే ఆయన ఆకస్మిక మరణం జరిగిందన్నారు. పంట రుణాలు, ఎరువుల విక్రయంతో పాటు సంఘం అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడన్నారు. ప్రస్తుతం సొసైటి ఆధ్వర్యంలో నూతన భవనం, పెట్రోల్ బంక్ ఏర్పాటు, గోదాములు నిర్మాణం వంటివి సాంబరెడ్డి ద్వారానే సాధ్యమైం దన్నారు. ఆయన యొక్క ఆశయ సాధనకు తమవంతు కృషి చేస్తామన్నారు. అలాగే సభ్యుల యొక్క సూచన, పాలకవర్గం నిర్ణయం మేరకు సొసైటి ఆవరణం లో ఫంక్షన్‌హాల్ నిర్మానానికి తనవంతుగా రూపాయలు 50లక్షల నిధులు మంజూరి చేస్తామన్నారు. ఇందుకు సాంబరెడ్డి జ్ఞాపకార్థంగా ఈ నిర్మాణం ఉంటుందని సభ పూర్వకంగా ఎమ్మెల్యే హామి ఇవ్వడంతో వారంతా సంతోషం చారు. త్వంలోనే నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీవో సంజీవరెడ్డి, సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రావు, నోడల్ ఆఫీసర్ కీరునాయక్, తెలంగాణ సహకార సంఘం గెజిటెడ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎంపిపి బాదావత్ విజేందర్, జడ్పిటిసి బానోతు పత్తినాయక్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, సొసైటి వైస్ చైర్మన్ చింతకింది వంశీ, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, సొసైటి సీఈవో చిట్టె రవి, పాలకవర్గ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రం చెన్నారావుపేటలో యువకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున శోభయాత్ర నిర్వహించారు. ఇందుకు ఎస్ఐ తోట మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని యువకులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి తరం యువతీ యువకులు ఛత్రపతి వీర శివాజీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు గంగిడి మౌనిక్‌రెడ్డి, కంకల రాజు,



గాదెగోని విక్రమ్, సాయిగణేష్, మంగ రవితేజ, మహ్మద్ వసీం అక్రమ్, రాసమల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**కోనాపురంలో...**

అలాగే మండలంలోని కోనాపురం గ్రామంలో ఛత్రపతి వీర శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కుల పెద్ద గుజ్జుల బాబురావు ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మండల అధ్యక్షులు సొడగాని రాజువీరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు అంబీరు వీరన్న, దౌతపురపు శంకర్‌రావు, లక్ష్మణ్‌రావు, గుజ్జుల బక్కయ్య, దోలె రాజేశ్వర్‌రావు, వీరయ్య, లడే రాకేష్, నాగరాజు, బుచ్చిబాబు, రమేష్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆదర్శ ప్రాయుడు ఛత్రపతి శివాజి మహారాజ్

**నల్లబెల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

అంటరాని తనం, అస్పృశ్యత నిర్మూళన కోసం నాడే ప్రజలనందరిని చైతన్యవంతం చేసిన మహనీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన అందరికి ఆదర్శ ప్రాయుడని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రేలకుంట గ్రామంలో శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆరె కులస్తుల ఆధ్వర్యంలో ఇటీవల ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది ప్రారంభించడంతో పాటు ఆ మహానుభావుడికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో కులమతాలు అనేవి, అంటరాని తనం అనేవి నిర్మూళించేందుకు నాడే కృషి చేసిన మహనీయుడు శివాజి అని తన జీవిత చరిత్ర ప్రజాసేవకే అంకితం అయిందని ఆయన గుర్తు చేశారు. నేటి యువత శివాజీ మహారాజ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు రుణవిమోచన కమిటి చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు హింగ్లె శివాజీ, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, నాగంపెల్లి కిరణ్‌కుమార్, స్థానిక సర్పంచ్, సిద్దూరి రత్నాకర్‌రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, స్థానిక ఎంపిటిసి ఎలబోయిన సుష్మిత రాంబాబు, తేజావత్ సమ్మయ్యనాయక్, సుధీర్‌బాబులతో పాటు ఆరె కుల సంఘ రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు బస్టాండు కూడలిలో ఆరె కుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించడంతో పాటు కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాగంపల్లి మోహన్‌రావు, ప్రభాకర్, బాబురావు, రేవూరి నర్సింహారెడ్డి, నీల శ్రీనివాస్‌గుప్తా, అంబరగొండ రాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని రుద్రగూడెం, తదితర గ్రామాలలో శివాజీ జయంతి వేడుకలు ఆయా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు.

**దుగ్గొండిలో....**

ఛత్రపతి శివాజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర నాయకులు మోర్తాల చందర్‌రావు అన్నారు. మండలంలోని వెంకటాపురం శివాజీ నగర్ రేకంపల్లి, మధిరె, చావలబండ, మందపల్లి, గిర్నిబావి, లక్ష్మీపురం,



స్వామిరావుపల్లె గ్రామాల్లో ఆదివారం ఛత్రపతి శివాజీ 394వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కేక్‌ను కట్ చేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరె కులస్తులు చేయి చేయి కలిపి హక్కుల సాధన కోసం నిరంతరం పాటుపడాలన్నారు. ఛత్రపతి శివాజీ అలుపెరగని పోరాటాలు చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో హింగ్యె బుజంగరావు, సుకినె రాజేశ్వర్‌రావు, ఒలిగె నర్సింగరావు, గుండెకారి రవికుమార్, లాండ్యె రమేష్, మదుతుల పాటి కుమార్, హింగ్యె రాజు, కంటివాడి రాజు, హింగోలి రాజేశ్వర్‌రావు, లింగంపెల్లి ఉమా రవీందర్, విజయమోహన్‌రావు, మోర్తాల రాజు, రంపీస సోని రతన్ తదితరులు పాల్గొన్నారు.




## సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో తండాల అభివృద్ధికి కృషి చేస్తా

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**



నర్సంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

సంత్‌సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో తండాల అభివృద్ధికి కృషి చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సంత్‌సేవాలాల్ మహారాజ్ 284 జయంతి భోగ్ భండార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ సేవాలాల్ హరాజ్ ఒక సామాజిక ఉద్యమకారుడు.. గిరిజన లంబాడీలను ఏకం చేసి గొప్ప సంస్కృతిని జీవన విధానాన్ని బోధించిన ఆధ్యాత్మిక గురువుగా చరిత్రలో నిలిపోయారు. వారి జీవితం నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. అన్ని తండాలకు రవాణా సౌకర్యం కోసం బీటీ రోడ్లను, సీసీ రోడ్లను ఏర్పాటు చేయడం అదేవిధంగా గిరిజనులకు పది శాతం రిజర్వేషన్ కల్పించడ జరిగిందన్నారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక చొరవతో నర్సంపేట నియోజకవర్గానికి గిరిజన సైనిక్ స్కూల్, డిగ్రీ కళాశాలతో పాటు బాలికల కోసం హాస్టల్‌ను తీసుకురావడం జరిగిందన్నారు. అనేక మంది యువతకు ఉద్యోగ అవకాశాలను కూడా కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పీఏసిఎస్ చైర్మన్లు, గిరిజన లంబాడా నాయకులు, పెద్దలు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు క్షమాపణ చెప్పాలి



నర్సంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌పై అనుచిత వాఖ్యలు మాట్లాడిన తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఏబీఎస్ఎఫ్, లంబాడ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ ప్రజాస్వామిక దేశంలో ఎవరైనా ఈ పార్టీ వాళ్లైనా పార్టీలు పెట్టుకొని ప్రజల అవసరాల మేరకు ప్రజల సమస్యల కోసం పాదయాత్ర చేసుకోవాలి కానీ వ్యక్తిగత దూషణలు గానీ చేయకూడదు అలాగే వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాదయాత్రలో భాగంగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మీద అనుచిత వాఖ్యలు చేయడం వలన పాదయాత్రకు నిరాకరించడంతో కోర్టు పర్మిషన్‌తో మళ్లీ షరతులు విధించి ప్రజలను గానీ ఏ ఒక్కరు గాని వ్యక్తిగతంగా విమర్శించకూడదని చెప్పినప్పటికీ కూడా మహానుభావుడు ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌పై అనుచిత వాఖ్యలతో పాటు కొజ్జా అని సంభోధించడం షర్మిల అవివేకమని అన్నారు. లంబాడి సామాజిక వర్గానికి మొత్తం బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో భవిష్యత్తులో పాదయాత్రను అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ శ్రీకాంత్, ప్రవీణ్, విజయ్, ఫణీందర్, రాజు, గద్దర్ పాల్గొన్నారు.

# షర్మిలమ్మను అరెస్టు చేయడం అక్రమం

**ఎమ్మెల్యే అక్రమాలను ప్రశ్నిందుకే ఎస్సీఎస్టీ కేసు నమోదు**

**వైఎస్సార్ టిపి ములుగు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి**

ములుగు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం పాదయాత్ర చేస్తున్న వైఎస్సా ర్ ఆర్‌టిపి వ్యవస్థాపక అధ్యక్షురాలు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కేంద్రం లోని వైఎస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడారు. గత మూడు రోజులుగా షర్మిలమ్మ పాద యాత్ర చేస్తున్న సందర భంలో ప్రజలను కలుస్తూ వారి సమస్య లను వింటూ మహబూబ్‌బాద్ బహిరంగ సభలో అక్కడి ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేస్తున్నటువంటి అక్రమాలు, భూ కబ్జాల విషయంపై ప్రజలు షర్మిలమ్మకు వివరించారు. ఈ విషయాలను ప్రజల తరపున షర్మిలమ్మ ప్రశ్నించగా తట్టుకోని బిఆర్ఎస్ గుండాలు షర్మిలమ్మ క్యాంపు పై రాళ్ల దాడి చేయడం ఫ్లెక్సీలను చింపి వేయడాన్ని ఆయ న తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ దౌర్జన్యా లపై ప్రశ్నించినందుకు ఆమెపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టి షర్మిలమ్మను అరెస్టు చేయడాన్ని సిగ్గుమాలిన చర్యగా ఆయన అభివర్ణించారు. షర్మిలమ్మ అరెస్టు చేసి పోలీసులు వాహనంలో తీసుకుపోతున్న క్రమంలో రాళ్ల వేయడం, శంకర్ నాయక్ అనుచరులు చేస్తున్న అరాచకాలు ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని ఆయన అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం అవినీతి పరులైన తన ఎమ్మెల్యేలను కాపాడుకోవ డానికి షర్మిలమ్మను అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్యగా శ్రీనివాస్ రెడ్డి అభివర్ణి చారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి మెట్టు సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాదర్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అన్న తిరుపతి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల ప్రవీణ్, ములుగు మండల అధ్యక్షులు కొండబోయిన దిలీప్, నాయకులు లెక్కల అమరేందర్ రెడ్డి, గూడెపు కర్ణాకర్ రెడ్డి, పావురాల భిక్షపతి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రామప్పలో ఏర్పాట్లపై అధికారుల వైఫల్యం

**శివపార్వతుల కళ్యాణం వీక్షించకుండా**

**చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్**

వెంకటాపూర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా అధికారులు చేపట్టిన ఏర్పాట్లు హిందువుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా ఉన్నాయని బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం కావడంతో వేలాది మంది భక్తులు జాగరణ చేస్తూ రాత్రి వేళలో శివపార్వతుల కళ్యాణాన్ని వీక్షించేందుకు తరలి వచ్చారని, వారిని కళ్యాణం జరిగిన ప్రాంగణానికి వెళ్లకుండా అడ్డుకున్న అధికారుల తీరు సరిగా లేదన్నారు. హిందు దేవాలయాల పట్ల సిఎం కేసిఆర్ తో పాటు కొందరు అధి కారులు కూడా అభివృద్ధి పనులలో వివక్ష చూపుతున్నారని ఆరోపిం చారు. రామప్ప దేవాలయానికి వచ్చిన వేలాది మంది భక్తులు తూర్పుదారిన దర్శనానికి వెళ్లవలసి ఉంటుందని, తగిన ఏర్పాట్లు చేయకపోవడంతో దర్శనం కోసం భక్తులు ఇబ్బందులు పడాల్సి వచ్చిందని అన్నారు. పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్టా మరిన్ని వసతు లు కల్పించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్ల వ్యవహరించడం సరికాదని తెలిపారు. విద్యుత్ దీపాల కాంతుల్లో కనిపించాల్సిన రామప్ప దేవాలయాన్ని కొద్దిసేపు మాత్రమే తమ ప్రకటనలను ఆల యంపై కనిపించే వరకు వెలుగులు ఉంచి తర్వాత చీకట్లో ఉంచడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సమస్యలకు కారణ మైన అధికారులపై చర్యలు తీసుకో వాలని జవహర్ లాల్ డిమాండ్ చేశారు.



# నేతకాని కులస్థులకు ప్రత్యేక ప్యాకేజ్ అందించాలి

**ఆదివాసీలతో సమానంగా ఏజెన్సీ హక్కు కల్పించాలి**

**ఎమ్మెల్యే దుర్గం చిన్నన్న**

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: నేతకాని కులస్థులకు ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ అందించి ఆదివాసీలతో సమానంగా ఏజెన్సీ హక్కులు కల్పించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నన్న అన్నారు. స్థానిక బీఆర్ పంక్షన్ హాలునందు ఆదివారం నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు దుర్గం రమణయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నేతకాని సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేతకాని కులస్థులకు అనేక మంది పేదవారు ఉన్నారని వారికి సరైన వసతి ఇళ్ళు, చదువు, వైద్యం అందడం లేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం లోనే నేతకాని కులస్థులకు సరైన న్యాయం జరుగుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గం రమణయ్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి నేతకాని కులస్థులందరం కలిసి కట్టుగా ఉంటూ ఒక తాటి ఉండాలని సూచించారు. ఎ స్సీలలో 59కులాలున్నాయని, అందులో నేతకాని కులస్థులు కూడా ఉన్నా రని, దీనిని ప్రభుతం మరియు ప్రజా ప్రతినిధులు గుర్తిం చాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్, జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కావిరి చిన్ని కృష్ణ, చిన్న రాజయ్య, నర్సింగ రావు, కాంతారావు, లక్ష్మీకాంత్, చంద్రబాబు, వెంకటేష్, మల్లేష్, చింతగూడెం సర్పంచ్ నారాయణ, దుర్గం రాజేష్ తదితరులు పాల్గొ న్నారు.



# ములుగు వార్త

## కోరమండల్ కంపెనీ గ్రామీణ బాలికల ప్రతిభ పురస్కారం అందుకున్న చీకుర్తి పూజిత




వెంకటాపూర్, ఫిబ్రవరి 19, ప్రభతవార్త : కోరమండల్ కంపెనీ ఫర్టిలైజర్ కంపెనీ గర్ల్స్ చైల్డ్ ఎడ్యుకేషనల్ స్కీంలో ఇటీవల నిర్వహించిన ములుగు జిల్లా స్థాయి పోటీల్లో వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థినిలు చీకుర్తి పూజిత ప్రథమ బహుమతి రూ. 5 వేలు, నర్ర అఖిల ద్వితీయ బహుమతి రూ. 3 వేలు గెలుపొంది నగదు పురస్కారం అందుకున్నారు. ఈ మేరకు ఫర్టిలైజర్ కంపెనీ అధికారులతో పాటు ఎస్ఎంసీ చైర్మన్ చీకుర్తి రమేష్, ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావులు విద్యార్థులను అభినందించారు. 2021-2022 విద్యా సంవత్సరం లో కోరమండల్ కంపెనీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలను ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించగా పూజిత, అఖిల ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థినిలకు హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులతో పాటు క్వాలిటీ విద్యా కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ చీకుర్తి రమేష్, ఉపాధ్యాయులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పరామర్శ

రఘునాథపల్లి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త : మండలంలోని ఖిలాషాపురం గ్రామానికిచెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు దుబ్బాక వేణు ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా అతని కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆదివారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఖిలాషాపురంలోని సర్వాయిపాపన్న కోటను ఆయన సందర్శించి మాట్లాడుతూ పాపన్న కోట చారిత్రక వారసత్వ సంపదను రక్షించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవి, రంజిత్‌కుమార్, చంద్రశేఖర్‌రావు, మంగు జయప్రకాష్, జ్యోతి, శ్రీహరి, యాదవరెడ్డి, వెంకటేష్, శేఖరయ్య పాల్గొన్నారు.

## వైభవంగా హోమం.. మాస కళ్యాణం..



చిల్పూర్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త : శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం చిల్పూరు గుట్ట గ్రామం మండలంలో ఆదివారం శ్రీ స్వామివారి శ్రవణా నక్షత్రం పురస్కరించుకుని హోమం, మాస కళ్యాణంను అత్యంత వైభవంగా ఆలయ అర్చకులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సభ్యులు, ఆలయ ముఖ్య అర్చకులు బ్రాహ్మణపెల్లి రవీందర్‌శర్మ, అర్చకులు ఎస్.రంగాచార్యులు, ఎస్.కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోనేటి గర్భాన కొలువుదీరిన అగస్థేశ్వరస్వామి

## వివిధ జిల్లాల నుండి జాతరకు పెద్దఎత్తున భక్తులు

## 18నుండి20వరకు గుట్టపై మహాశివరాత్రి జాతర

**మరిపెడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**
కోరిన కోర్కెలు తీర్చే భక్త గ్రేసరుడు కోనేటి గర్భాన కొలువుదీరిన అగస్థేశ్వరుడు. ఈ ప్రాంత ప్రజలకే కాకుండా యావత్ తెలంగాణ మొత్తానికే చారిత్రాత్మక ప్రదేశంగా గుర్తింపు పొందిన దేవునిగా, అగస్థప్పయ్యగా పిలుస్తారు. మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా మూడురోజుల పాటు మహాజాతర నిర్వహిస్తారు. అనేక ప్రాంతాల నుండి స్వామివారిని దర్శించుకోవడం కోసం తెల్లవారుజామున మూడు గంటలకే భక్తులు గుట్టనేక్కి మొక్కులు చెల్లించుకుంటారు.

**స్థలపురాణం:**
త్రేతాయుగంలో అగస్థ మహర్షి విశ్వ కళ్యాణం కోసం అఖండ భారతావని పర్యటన చేస్తూ దక్షిణదిశవైపుగా ప్రయాణిస్తున్నప్పుడు మార్గమద్యలోని అబ్బాయిపాలెం గ్రామశివారు కొండపై శ్రీస్వయంభు శివలింగాన్ని ప్రతిష్టించి ప్రతినిత్యం గంగాజలంతో అభిషేకం చేయదలచి గంగామాతను ప్రార్ధించగా ఇక్కడ కోనేరులో గంగామాత కొలువైందని, కోనేరుకు కాశిలో ఉన్న గంగానదితో నిత్య ప్రవాహాదార ఉంటుందని కోనేటి గర్భానా మహాశివుడు కొలువై వున్నాడని పూర్వికులు తెలుపుతున్నారు. ప్రసిద్ధిచెందిన కొండచుట్టూ ప్రాంతాలలో ఔషధ మూలికలు, కమనీయ వృక్షాలతో ఈ ప్రాంతమంతా రమణీయంగా ఉంటుంది. ఈ మైదానప్రాంతం అగస్థ మహర్షి పేరు మీదనే ఆనాటి అగస్థప్పయ్య పాలెంగా ఏర్పడింది. ఆ తర్వాత కాలానుగుణంగా అబ్బాయిపాలెంగా పిలువబడుతుంది. ఈ ఊరిలో కొలువుదీరిన మహాశివునికి దేవాలయాన్ని ఏర్పాటు చేసి మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తూ భక్తులు జాగారం,ఉపవాసాలు చేసి ముక్తిని ప్రసాదించే భాగ్యాన్ని ఆ పరమశివుడు కల్పిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈమహాజాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని మౌళిక వసతులు ఏర్పాట్లు చేశారు. భక్తుల కొరకు ప్రత్యేకంగా అర్చనలు, అభిషేకాలు, పూజలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు ప్రసాద్‌శర్మ తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం అగస్థేశ్వర స్వామిని డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట జిల్లా గ్రాంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, వంటికొమ్ము అప్పిరెడ్డి, అబ్బాయిపాలెం సర్పంచ్ జినక మణి ఇద్దయ్య, ఎండి అయూబ్‌పాషా తదితరులు దర్శించరుకొని మొక్కులు చెల్లించుకున్నారు.





# మానుకోటలో ఘనంగా మహాశిరాత్రి వేడుకలు

## -భారీగా హాజరైన భక్తులు

## -అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం





**మహబూబాబాద్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**
జిల్లాలోని శ్రీపార్వతిరామలింగేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారి కళ్యాణం శనివారం అర్ధరాత్రి అంగరం వైభవంగా నిర్వహించారు. 22సంవత్సరాల తర్వాత వచ్చిన శనిత్రయోదశితో కూడిన మహాశివరాత్రి చాలా విశేషమైనటువంటి రోజు. ఉదయం మూడు గంటల నుండి స్వామివారి దర్శనానికి భక్తులు తండోపతండాలుగా వచ్చారు. తెల్లవారుజామున అభిషేకం తర్వాత సర్వదర్శనం 11రుద్రములతో ఏకాదశి రుద్రాభిషేకములు జరిగాయి. శనిత్రయోదశి కలసిరావడం వలన నవగ్రహ పూజలు చాలామంది భక్తులు శనిపూజలు చేసుకున్నారు. రాత్రి 9గంటల నుండి స్వామివారి కళ్యాణం ఘనంగా జరిగింది. తలంబ్రాలు పడెంతవరకు భక్తులు శివనామస్మరణలో లీనమయ్యారు. స్వామివారికి లింగోద్వకాలంలో అర్ధరాత్రి 12గంటల నుండి 11రకాల ద్రవ్యములతో అభిషేకం నిర్వహించి వేలమంది భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు సుధాకరశాస్త్రి తెలిపారు.

# ఘనంగా మల్లన్న కళ్యాణోత్సవం

**జనగామ టౌన్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక మల్లన్న దేవాలయంలో యాదవసంఘం ఆధ్వర్యంలో ఆదివారం మల్లన్న కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించినట్లు అఖిలభారత యాదవ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక సిద్దిరాజ్ యాదవ్ తెలిపారు. ఈసందర్భంగా కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, జనగామ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ హాజరై మల్లన్న కళ్యాణోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర క్యాలెండర్‌ను ఎంపి ఆవిష్కరించారు. ఈసందర్భంగా యాదవసంఘం నాయకులు ఎంపీని కలిసి సంఘం భవన నిర్మాణంకోసం సహాయం అందచేయాలని కోరగా వెంటనే రూ.10లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారనానరు. కార్యక్రమంలోమున్సిపల్ వైస్‌చైర్మన్ రాంప్రసాద్, సంఘం జిల్లా కోకన్వీనర్ సాదం రాజయ్య, పట్టణ గౌరవ అద్యక్షులు కానుగంటి ముత్తయ్య, పట్టణ అధ్యక్షులు కానుగంటి శేఖర్, సంఘం జిల్లా నాయకులు ఆర్.మల్లయ్య, ఆర్.శ్రీశైలం, బనుక శివరాజ్‌యాదవ్, కూకట్ల మల్లయ్య, పులిగిల్ల మధు, కాశీ, అశోక్, మల్లయ్య, చంద్రయ్య, రాజు, గాజుల శేఖర్, తొట్టెనరేందరన, దండేబోయిన ధర్మేందర్, మారబోయిన ప్రకాష్, అశోక్,రాజేష్, శ్రీనివాస్‌తోపాటు కులసంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా లింగోద్భవ కార్యక్రమం



**నల్లబెల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని గుండ్లపహాడ్ శివాలయంతో పాటు మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ఘనంగా లింగార్చన, జాగరణతో పాటు లింగోద్భవ కార్యక్రమం ఆదివారం తెల్లవారు జాము వరకు నిర్వహించారు. దేవాలయ పూజారులు బెలిగిని మటం రాజకోటయ్య స్వామి, కొండా కృష్ణస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడంతో పాటు ప్రత్యేక బిల్వార్చనలు, పంచామృ తాల అభిషేకాలు నిరంతరంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అనేక గ్రామాల భక్తులు పాల్గొని శివరాత్రి పండుగ వాతావరణాన్ని ఘనంగా నిర్వహించారు. భజన కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# పోరాట యోధుడు యుగపురుషుడు చత్రపతి శివాజీ



## హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 19:**
చత్రపతి శివాజీ మహారాజ్ గోప్ప పోరాట యోధుడు యుగపురుషుడని హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ బాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన చత్రపతి శివాజీ 396వ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంతో పాటు ప్రపంచ దేశాలకు ఆయన ఒక యుగ పురుషుడని తిరుగుబాటుకు ధైర్యసాహాసానికి ఆయనోక చిరిత్రలో లిఖించిన వ్యక్తి అని వందల సంవత్సరాలు గడిచినా ఆయన జ్ఞాపకాలతో విధ్యార్థుల పాఠ్య పుస్తకాల్లో జీవిస్తూనే ఉన్నాడని అన్నాడు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంఘం మండల అధ్యక్షుడు కుడితాడి రాజు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఆరెకుల సంఘం జిల్లా అధ్యక్షుడు హింగే శివాజీ, ఉపాధ్యక్షులు సుక్కినే సధాకర్ రావు, హంగే బాస్కర్, హింగే రవిందర్, స్థానికి సర్పంచ్ నిరంజన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఎల్తూరి స్వామి, గొల్లె మహెందర్, వెంకటేశ్ యాదవ్, చింతల పల్లి సర్పంచ్ కుడితాడి అనిత, ఎంపిటిసి బొంకూరి రజిత రవిందర్, ఎంపిటిసి యశోధ, ఆరెకుల సంఘం నాయకులు రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, గోపాల్, చందర్‌రావు, నర్సింగం, హింగే రవి, గౌతమ్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా కలెక్టర్ సార్ నాకు పెన్షన్ ఇప్పించడి

**టేకుమట్ల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉడుత ఓదెలు యాదవ్ అనే నిరుపేద నాకు పింఛన్ ఇప్పించండి సారు అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌ను కోరారు. భాదితుడు ఉడుత ఓదెలు తెలిపిన వలన ప్రకారం తనకు పుట్టుకతోనే ఒక కన్ను కనబడేది కాదని, గత రెండు సంవత్సరాల క్రితం రెండో కన్ను కూడా పూర్తిగా పని చేయకుండా పోయిందని, గతంలో వికలాంగుల పింఛన్ 500 రూపాయల పోందేవాడినని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పింఛన్ రావట్లేదని ఓదెలు ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు భార్య ముగ్గురు సంతానం ఉన్నారని తన భార్య మూగదని నిరుపేద కుటుంబంలో పుట్టిన తన పిల్లలను పోషి ంచడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కోంటున్నానని ఆయన బోరున విలపిస్తూ తెలిపారు. పింఛన్ మంజూరు కోసం గత కొన్ని సంవత్సరాలుగా సంబంధిత అధికారుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారి పోయానని, ఫింఛన్ మంజూరు కోసం వెళ్తే ఆధార్ కార్డుతో ఓపెన్ కావడం లేదని అధికారులు దాట వేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా వికలాంగుల పింఛను మంజూరు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ మిశ్రాను భాధితుడు ఉడుత ఓదెలు కోరారు.






# ప్రజా గోస బిజెపి భరోసా ఉద్యమంలా సాగాలి

## అధికార పార్టీ అక్రమాలను ప్రజల్లోకి తీసుకెల్లాలి

## తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

**వరంగల్ ప్రభాతవార్త ఫిభ్రవరి 19:**
తెలంగాణ రాష్ట్ర బిజెపి అధిస్టానం ప్రతిష్టాత్మకంగా నిర్విహిస్తున్న ప్రజా గోస బిజెపి భరోసా శక్తి కేంద్రాల కార్నర్ సమావేశాలు ఒక ఉధ్యమంలా సాగాలని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఆదివారం తూర్పు నియోజక వర్గంలోని 39వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జి మాదాసు శ్యాం అధ్యక్షతన నిర్వహించిన కార్నర్ సమావేశానికి ముఖ్య అతిదులుగా కుసుమ సతీష్ బాబు, అచ్చ విధ్యాసాగర్, వన్నాల శ్రీరాములు పాల్గోన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఇదే డివిజనలో 2015వ సంవత్సరం సాకరాశికుంట ఎస్సీ కాలనీకి వచ్చి డబుల్ బెడ్రూమ్స్ నిర్మించి కోబ్బరికాయ కొట్టి మీతోనే కల్లు గుడాలు తాగుతానని మాట ఇచ్చిన కెసిఆర్ ఎక్కడున్నాడో అధికార పార్టీ ప్రజప్రతి నిధులకే తెలియాలని అన్నారు. సాకరాసి కుంట స్థలం 14 ఎకరాలు కబ్జాకు గురై చుట్టూ ఉన్న దలితులు కనబడకుండా ప్రహారి నిర్మించిన బిఆర్ఎస్ నాయకునికి ఎమ్మెల్యే అండదండలు ఉండడం సిగ్గుచేటని అన్నారు. ప్రహారి నిర్మాణంతో చూట్టూ ఉన్న ఇండ్లల్లో వర్షాలు వచ్చినప్పుడు పందులతో, పాములతో రోగాలతో స్వైర విహారం చేయాల్సి వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునా రెడ్డి, కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్, మన్‌కి బాత్ జిల్లా ప్రబారి పుప్పాల రాజెందర్, రాష్ట్ర నాయకులు మార్టిన్ లూథర్, పుప్పాల శ్రీనివాస్, ఓం ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్, చింతం రాజు, అపురూపు అజినీష్, డివిజన్ అధ్యక్షులు మాచర్ల రవిందర్ కార్యదర్శి కారంపుడి ఉమేశ్, తూర్పు సోషల్ మీడియా ఇంచార్జి ఇనుముల అరుణ్, ఒబిసి మోర్చా డివిజన్ అధ్యక్షులు పొనుగోటి జక్కన్న, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు ఆకుల శ్రీవాణి, బూత్ అధ్యక్షులు కలువాల కాహుల్, పట్ల సాగర్, తదితరులు పాల్గొన్నారు.





## శివాలయాలను దర్శించుకున్న ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు



**కమలాపూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 19:**
మహాశివరాత్రి పర్వదినం పురష్కరించుకుని మండల కేంద్రంలోని కమలాపూర్, అంబాల, మాదన్న పేట, శ్రీరాముల పల్లి, గునిపర్తి తదితర గ్రామల్లోని శివాలయాలను రాష్ట్ర కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి బల్మూరి వెంకట్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహింహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఆ మహాదేవుని ఆశిస్సులతో ప్రజలందరూ సు:ఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వచ్చే సంత్సరం వరకు తెలంగాణలో సుస్థిర పాలన అందించే కాంగ్రెస్ పార్టీ అధికారింలోకి రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న కుటుంబ పాలన పోయి స్వేచ్చా స్వాతంత్ర్యం కలిగిచ్చే రాహుల్ గాంధీ పాలన రావాలని రాష్ట్ర ప్రజలు ఆ కాలేశ్వరున్ని ప్రార్ధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండపు చరణ్ పటేల్, టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ తౌటం రవిందర్, జిల్లా ఉపాధ్యాక్షులు దేశిని ఐలయ్య, మండల నాయకులు కుంభంపాటి ప్రసాద్, పాక రాజు, కొండపాక మనీష్, అనిల్, హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్, జమ్మికుంట నాయకులు కాసుబోసుల వెంకన్న, రాకేశ్, తాజ్, రాజు, కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేడ్కర్ సంఘం కమిటిలో ముగ్గురికి స్థానం

**కమలాపూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 19:**
తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ సంఘం కమిటి హన్మకొండ జిల్లా అంబేడ్కర్ సంఘం నూతన కమిటి ప్రకటనలో జిల్లా ఉపాధ్యక్షులుగా పుల్ల హేమంత్ కుమార్, జిల్లా సహాయ కార్మదర్శిగా గాజుల సరేశ్, కార్యదర్శిగా ఇనుగాల రాములును ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ వారి మీద నమ్మకంతో భాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర జిల్లా నాయకులకు సంఘం భాద్యులకు ప్రత్యేక కృతజ్ఞలు తెలియ జేశారు. అంబేడ్కర్ ఆశయాలను బ్రతికిస్తూ ప్రజల్లోకి తీసకెల్తూ ధలితులను ఐక్యతతో పటిష్టం చేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

## వైభంగా శివపార్వతుల కళ్యాణం



**వేలేరు ప్రభాతవార్త ఫిభ్రవరి 19:**
మహాశివరాత్రి పండగ పురష్కరించుకుని మండలంలోని వేలరు రుద్ర రామేశ్వరాలయం, కమ్మరిపేటలోని కోటి లింగాల గుడులలో శివ పార్వతులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్లికుదుర్ల గ్రామ పరిధిలోని శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మల్లికుదుర్ల పాలక వర్గం తరుపున పర్పంచ్ గోదన రాజిరెడ్డి దంపతులు స్వామి వారికి కోలాటాలు నృత్యాలలు డప్పు చప్పుల్లు డిజే సౌండ్లతో అంగరంగ వైభవంగా తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. మండలంలోని శివాలయాలు శివ పార్వతులు కళ్యాణ వేడుకలు శివ నామ స్మరంనతో భజనలతో మారుమోగాయాయి. ఈ వేడకలకు మల్లికుదుర్ల ఎంపిటిసి వెంకటేశ్వర్లు, పేరబోయిన రవి యాదవ్, పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో చత్రపతి శివాజి జయంతి వేడుకలు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 19:**
మండల కేద్రంలోని దామెర గ్రామంలో ఆరెకుల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో చత్రపతి శివాజి 396వ జయంతి వేడుకలు జిల్లా కార్యదర్శి అంబీర్ శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా సంఘం గౌరవ అధ్యక్షులు మోరె బాపూరావు మాట్లాడుతూ భారత దేశానికి ఓ యుగ పురుషుడని తిరుగుబాటుకు ధైర్యసాహాసానికి ఆయనోక చిరిత్రలో లిఖించిన వ్యక్తి అని వందల సంవత్సరాలు గడిచినా ఆయన జ్ఞాపకాలతో విధ్యార్ధుల పాఠ్య పుస్తకాల్లో జీవిస్తూనే ఉన్నాడని అన్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వలిగె శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు ఆధార్ పంధి శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శి అంబీరు రాములు, కోశాధికారి కరట్లపల్లి నగేశ్, గ్రామ ఆరెకుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రావణ వాహనసేవ



**ఐనవోలు, ప్రభాతవార్త**
మల్లికార్జునస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు ఉదయం రావణ వాహనసేవ సాయంత్రం రథోత్సవం పురవీధి సేవ, రథాంగ హోమం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను వాహనసేవల్లో మాడవీదుల్లో ఊరేగించారు. దేవరులను వాహనసేవలో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయగా భక్తులు రథాన్ని లాగుటకు పోటి పడ్డారు. కార య్రక్రమంలో ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్‌శర్మ, అర్చకులు నందనం భానుప్రసాద్‌శర్మ, నరేష్‌శర్మ, నందనం మధుశర్మ, వేదపారాయణదారు గట్టు పురుషోత్తమశర్మ, విక్రాంత్, వినాయక జోషి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు వసంతాలకు కలుసుకున్న పూర్వ స్నేహితులు

### గురువులకు పాదాభివందనాలు చేసిన శిశ్యులు

### ముల్కనూర్ కేంద్రంగా స్నేహితుల కోలాహాలం



**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిభ్రవరి 19:**
మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 1982 సంవత్సరానికి చెందిన నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న పూర్వ విధ్యార్థులు ఒకే చోట కలుసుకుని కోలాహాలం సృష్టించారు. ఆదివారం ముల్కనూర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌లో స్థానిక సర్పంచ్ మాడుగుల కొమురయ్య ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పూర్వ విధ్యార్థుల సమ్మేలనం సమావేశానికి స్నేహితులు అందరూ హాజరయ్యారు. ఈ సంధర్బంగా తమకు చదువు చెప్పి విధ్యా బుధ్దులు నేర్పిన గురువులకు పూజలు నిర్వహించి పాధాభి వందనాలు చేసి గురుభక్తిని చాటుకున్నారు. 1982సంవత్సరం పదవ తరగతికి చెందిన బ్యాచ్‌లో 76మంది విధ్యార్థులకు 42మంది హాజరు కాగా స్వర్గస్తులైన 11మంది విధ్యార్ధులకు కృతజ్ఞతతో మౌనం పాటించారు. స్వర్గస్తులైన విధ్యార్తుల కుటుంబ సభ్యులకు ఆర్ అండ్ బిఎస్ ఈ భానోతు లక్ష్మణ్ ఆద్వర్యంలో హార్ధిక సహాయం అందజేశారు. ఈ వేడుక విజయవంతం కావడానికి సహాయ సహాకారాలు అందించిన సత్యనారాయణ సార్, వంగ మల్లన్న, అచ్చు శ్రీనివాస్, చిదురాల సధాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గురువులు మన్మోహన్ రెడ్డి, సుధర్శన్ రెడ్డి, నారాయణ సార్, ఫిజికల్ డరెక్టర్ తిరుపతి రెడ్డి, విధ్యార్థులు అయితె శ్రీనివాస్, కంకటి సదానందం, మిఠాయి శ్రీనివాస్ స్వామి, కాసగోని బాస్కర్, మాడిశెట్టి కుమార స్వామి తదితర స్నేహితుల బృందం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరమార్శించిన బిఆర్ఎస్ నాయకులు

**మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 19:**
గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని నక్కల పల్లి గ్రామానికి చెందిన చిదుల సదయ్య(50) అనోరోగ్యంతో మృతిచెందగా స్థానిక కార్పోరేటర్ భర్త బిఆర్ఎస్ నాయకులు ఈదురు విక్టర్ ఆద్వర్యంలో పలువురు నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేసి వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అక్కపెల్లి స్పందన్ గౌడ్, కార్యదర్శి నోముల హనుమాన్ రెడ్డి. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# ఓట్లకోసమే సంక్షేమ పథకాలు..!

**-అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్**
**-బీజేపీ ర్త్రాష ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి**




**బచ్చన్నపేట, ఫిబ్రవరి19ప్రభాతవార్త :** నిధులతో సంక్షేమ పథకాలు అని పేర్లు పెట్టి తెలంగాణ ప్రజల ప్రాణాలు తీస్తు ఓట్లకోసం సంక్షేమ పథకాలు తీసుకవచ్చిన కేసీఆర్ అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తున్నాడని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం మండలంలోని తమ్మడపల్లి, లింగంపల్లి గ్రామంతో పాటు మండలకేంద్రంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో దళితబంధు అనే పేరుతో దళితులను, గిరిజనబంధువు అనే పేరుతో గిరిజనులను, నిరుద్యోగ భృతి పేరుతో నిరుద్యోగులను, ఉద్యోగాల పేరుతో చదువుకున్న విద్యార్థులను, గొర్రెల పేర్లతో గొల్లకురుమలను, రుణమాఫీ, ఉచిత ఎరువులు అంటూ రైతులను, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అంటూ పేదప్రజలను, అభివృద్ధి పేరుతో పూర్తిగా తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఏకైక వ్యక్తి బీఆర్‌ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ అని విమర్శించారు. దేశం నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రపంచంలో ఐదవ ఆర్థికశక్తిగా ఎదిగి ప్రపంచానికి నాయకత్వం వహిస్తున్న తరుణంలో మరొకవైపు తెలంగాణలోని ప్రజలందరిని మద్యానికి బానిసచేసి మద్యం ద్వారా వచ్చిన నిధులతో సంక్షేమ పథకాలు అని పేర్లుపెట్టి తెలంగాణ ప్రజల ప్రాణాలు తీస్తు ఓట్లకోసం సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు తీసుకవచ్చారన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ మొత్తం నిర్వీర్యమై వైద్య వ్యవస్థ మొత్తం పేదవాడికి అందకుండా ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వ వైద్య సౌకర్యాలపై ప్రజలకు నమ్మకం కోల్పోయి ప్రతీ వ్యక్తి తాను సంపాదించిన డబ్బుతోపాటు అప్పులుచేసి తమ పిల్లలను చదివించుకోవడం, వైద్య సౌకర్యాలకు ఖర్చు చేయడానికి వారి పూర్తిసంపాదన, భూములు, జాగలు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో అనునిత్యం ఓట్లకోసం మాత్రమే వాడుకుంటు వారిని మోసం చేస్తుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, పార్లమెంట్ కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాంసాని బాలకృష్ణరెడ్డి, జూకంటి గణేష్, బంగారు మహేష్, గద్దరాజు, సర్పంచ్ కర్ణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ శైలజ రమేష్, ఉమ్మెంతల మల్లారెడ్డి, నీలం సిద్దులు, మ్యాకల రమేష్ పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అభివృద్ధిని పక్కనపెట్టిన ఎమ్మెల్యే..!

**- ర్త్రాష ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ - లిక్కర్ కుంభకోణంలో ఎమ్మెల్సీ కవిత**
**- బీజేపీ ర్త్రాష ఉపాధ్యక్షులు గుండె విజయరామారావు**



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజేపీ మద్దతు తెలుపడం వల్లనే రాష్ట్రం వచ్చిందని మాజీమంత్రి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె విజయరామారావు తెలిపారు. ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తానేదార్‌పల్లి గ్రామంలో బీజేపీ శక్తికేంద్రం ఇన్‌చార్జి పూంద్రు నవీన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌కు విజయరామారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బలహీనవర్గాల వారికి ప్రధాని మోడీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని ఆవిషయాలు మారుమూల గ్రామాల ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే రాజయ్య నియోజకవర్గ అభివృద్ధిని పక్కనపెట్టి పెళ్ళిళ్లు, పుట్టినరోజులు, శారీఫంక్షన్లకు తిరుగుతున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యే ఫంక్షన్‌కు వెళ్లితే బకెట్‌మటన్, ముదుసులు ఏర్పాటుచేయాలనట అని ఎద్దేవా చేశారు. దళితబంధు రాజయ్య కుటుంబ సభ్యుల అనుచరుల బంధు అయ్యిందని విమర్శించారు. 3లక్షల కమిషన్ తీసుకుని బాధితులకు దళితబంధు ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెడుతున్నారని మండిపడ్డారు. ఈవిషయాలు తెలిసిన కడియం శ్రీహరి, పల్లారాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేను నిలదీయకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజాసమస్యలు తీర్చడానికి బీజేపీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. సొమ్ము కేంద్రానిది సోకు కేసీఆర్ కుటుంబానిదని, ప్రజలు మోసగాళ్ల వెంట పోవద్దని, బీజేపీ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. పార్టీ రాష్ట్రనాయకులు, మండల ఇన్‌చార్జి రడపాక పవన్ మాట్లాడుతూ ఎన్నికల ముందు వచినచన రాజయ్య ఇప్పటివరకు గ్రామాల ముఖం చూడలేదని అన్నారు. ఇన్ని రోజులు కాంగ్రెస్, టీఆర్‌ఎస్‌ను గెలిపించారు. ఈ ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర యువనాయకులు రడపాక పవన్, నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, మండల అధ్యక్షుడు గట్టు కృష్ణ, ప్రధాన కార్యదర్శి బాస్కుల ఆరోగ్యం, తాళ్లపల్లి శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు మంద అనిల్‌యాదవ్, యువ మోర్చ మండల ఉపాధ్యక్షుడు ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

# వార్డుసభ్యుని ధీన పరిస్థితి..!

**- అపన్నహస్తం కోసం ఎదురుచూపు..!!**
**- బోన్స్ క్యాన్సర్‌తో కొడుకు**
**- లివర్ వ్యాధితో తండ్రి**

**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :** మండలంలోని తానేదార్‌పల్లి గ్రామ ఎనిమిదవ వార్డుసభ్యుడు మాచర్ల రాజు గత కొంతకాలంగా లివర్‌వ్యాధితో బాధపడుతున్నాడు. అలాగే అతని కొడుకు మాచర్ల శ్రీరామ్(16) కూడా బోన్స్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ఇల్లు గడవడమే కష్టంగా ఉండగా తమకు వచ్చిన జబ్బులకు చికిత్స చేయించుకోలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో తమ సమీప బంధువులు కొంత ఆర్థికసాయం అందించడంతో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవడం జరిగింది. డబ్బులు లేని పరిస్థితి ఏర్పడడంతో కొడుకు శ్రీరామ్ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీతో చికిత్స చేయించుకుంటున్నాడని, ఆరోగ్యశ్రీ లిమిట్



అయిపోవడంతో డబ్బులు ఇస్తేనే చికిత్స చేస్తామని వైద్యులు అనడంతో కొడుకు ఇంటివద్దనే ఉంటున్నాడు. అలాగే వార్డుసభ్యుడు రాజు ఇటీవల కెఎంసీలో జాయిన్ కాగా వారు ఉస్మానియాకు పంపించారని, అక్కడ ఎవరూ పట్టించుకోకపోవడంతో తిరిగి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. తండ్రి కొడుకులు ఇద్దరు భయంకరమైన వ్యాధులతో బాధపడుతు చికిత్స నిమిత్తం సహాయం చేసే దాతల గురించి ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తండ్రి కొడుకులను ఆదుకోవాలని గ్రామస్థులు, బాధితులు కోరుతున్నారు. దీనవస్థలో ఉన్నటువంటి తండ్రి, కొడుకులను ఆదుకోవడానికి దాతలు ఎవరైనా ఉంటే రాజు అకౌంట్ నెంబర్ 62262936754కు ఫోన్‌పే లేదా గుగుల్‌పే ద్వారా పంపించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## కన్నుల పండువగా శివకేశవుల రథోత్సవం..



**పాలకుర్తి, ఫిబ్రవరి19ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శివపార్వతులు, లక్ష్మీనరసింహస్వామి దేవతమూర్తులను రథోత్సవంపై ఆసీనులు చసి ఆలయం నుంచి బయలుదేరగా గ్రామంలోని వీధుల్లో ఊరేగించారు. దేవతామూర్తుల రథాన్ని శాలివాహనులు తీసుకెళ్లుతుండగా భక్తుల కోలాటం భజనలతో సాగింది. మహిళలు దేవతామూర్తులకు బిందెలతో నీళ్లుపోసి, మంగళహారతులతో స్వాగం పలికారు. రథోత్సవాన్ని ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మదార్, సర్పంచ్ వి.యాకాంతరావు, దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్య శర్మ, ఈవో రజనికుమారి, మండలపార్టీ అధ్యక్షుడు నవీన్, ఏసీపీ శ్రీనివాసరావు, ఆలయ ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు ప్రారంభించారు.

## హనుమాన్ ఆలయనిర్మాణానికి 20వేల విరాళం అందచేసిన జడ్పీటీసీ



**లింగాలఘణపురం, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :** లింగాలఘణపురం మండలం రామచంద్రగూడెం గ్రామంలో నూతనంగా నిర్మాణం తలపెట్టిన హనుమాన్ ఆలయానికి గాను గ్రామస్తుల అభ్యర్థన మేరకు బీఆర్‌ఎస్‌రాష్ట్ర యువనాయకులు, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.20వేలు ఆర్థిక సాయంను ఆదివారం అందచేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రగూడెం గ్రామస్తులు, జీడికల్ మాజీ దేవస్థానం చైర్మన్ సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నెల్లుట్ల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ నెల్లుట్ల శంకరయ్య, పాలసెంటర్ చైర్మన్ అందెం రాంరెడ్డి, వార్డుసభ్యులు కొత్త మల్లారెడ్డి, శివారెడ్డి, గ్రామపార్టీ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, సాయిరెడ్డి, అంజిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి గంగుల కృష్ణారెడ్డి తదితరులు హాజరయ్యారు.

## జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతా



**కొడకండ్ల, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :** మండలజర్నలిస్టుల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడుగా నర్మెట శేఖర్, ప్రధాన కార్యదర్శిగా జిలుకర కృష్ణాకర్, ఉపాధ్యక్షులుగా మెరుగుసోమేశ్వరన, కోశాధికారిగా పొన్నం వెంకన్న, ముఖ్య సలహాదారులుగా పన్నాల వెంకన్నశర్మ, నేతి ఉపేందర్, బాల్నె వెంకన్న, ఎండి.రహమాన్, పిండిప్రోలు దక్షిణమూర్తి, కార్యవర్గ సభ్యులుగా కోట కొమురెల్లి, నర్మెట శ్రీనివాస్, దూదిగాని నాగరాజ్, జవ్వాజి శ్రవణ్, నగేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతనంగాఎన్నికైన మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్మెట శేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతానని తెలిపారు.



# కాటారం వార్త

## సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**-గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర శ్రీకాంత్ నాయక్**

*కాటారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*



సేవాలాల్ మహరాజ్ 284వ జయంతిని పురస్కరించుకొని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర శ్రీకాంత్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాలన మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొని సేవాలాల్ మహరాజ్ సేవలను కొనియాడారు. వారి ఆశయ సాధనకు కృషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, మహముత్తారం జడ్పీటీసీ శారధ, మల్హర్‌రావు జడ్పీటీసీ ఐత కోమల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిటీసీలు రవీందర్ రావు, మహేశ్వరి, సర్పంచ్‌లు రఘురాం, రవి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు మల్లయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు అజ్మీరా కిషన్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, మండల కార్యదర్శి అశోక్, కాంగ్రెస్ నాయకులు గడ్డం కొంరయ్య, బానోత్ రాజు, రాజ్ యాదవ్, నవీన్, శ్రీధర్ యాదవ్, మంజారా నాయకులు ముకులోత్ కిషన్ నాయక్, లావుడ్య రమేష్, భోజ్య ప్రతాప్, రాము, రమేష్, జగన్, రాములు, దేవసింగ్, సమ్మయ్య, సక్కురాం, రవీందర్, తులసిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాటారం ట్రస్మ ఏరియా కమిటీ అధ్యక్షునిగా కొట్టె శ్రీశైలం

*కాటారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*



కాటారం ట్రస్మ ఏరియా కమిటీ అధ్యక్షునిగా కొట్టె శ్రీశైలం ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాటారం, మహదేవపూర్, మహముత్తారం, మల్హర్‌రావు, పలిమెల మడంలంలోని ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్లు ఆదివారం స్థానిక వివేకారంద పాఠశాలలో జరిగిన సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షునిగా కొట్టె శ్రీశైలం, ప్రధానకార్యదర్శిగా రేగటి రాజబాబు, కోశాధికారిగా బుర్ర వెంకటేశ్వర్లు గౌడ్, ఉపాధ్యక్షునిగా సుబాష్, సంయుక్త కార్యదర్శిగా కే.రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు నాగుల దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చీర్ల శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించినట్లుగా వారు తెలిపారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజు జయంతి వేడుకలు

*కాటారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలో బిఎస్‌పి కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహరాజు 394వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బొడ్డు రాజబాపుతో పాటు మాలభేరి రాష్ట్ర కన్వీనరన పీక కిరణ్, బిఎస్‌పి మహముత్తారం మండల అధ్యక్షుడు రామగిరి రాజు, నాయకులు సాగర్, అజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నలుగురు అరెస్ట్..

**-గొడ్డలి, ఎడ్లబండి స్వాధీనం**

**-నిందితులను రిమాండ్‌కు తరలింపు**

**-వివరాలు వెల్లడించిన సిఐ రంజిత్ రావు, ఎస్ఐ సుధాకర్**

**-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం**

*మహముత్తారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*




మహముత్తారం మండలం కొర్లకుంట గ్రామంలో బోధ ధర్మయ్య ఉరి వేసుకున్న కేసులో తల్లి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా అదే గ్రామానికి చెందిన వారు హత్య చేసి ఉరివేసుకొని చనిపోయినట్లు చిత్రీకరించినట్లు విచారణలో వెల్లడైనట్లు కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, మహముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్‌లు మహముత్తారం పోలీస్‌స్టేషన్లఒ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. యామన్‌పల్లిలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో బెల్లంకొండ రాములు, రాజేశ్వరిలను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టి, సంఘటన స్థలానికి తీసుకెళ్లి గొడ్డలి, ఎడ్లబండి, తువాల స్వాధీనపర్చుకొని వివిధ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బోధ ధర్మయ్యకు బెల్లంకొండ రాములుకు తగాధ ఏర్పాడగా ఇరువర్గాల మధ్య తీవ్రస్థాయికి రావడంతో ధర్మయ్య తువాలతో అతని మెడపై బలంగా గిరడంతో అక్కడికక్కడే మృతి చెందగా, మృతదేహన్ని గ్రామ ఆవరణలో ఉన్న లంబాడిపల్లి టేకు తోటలో బెల్లంకొండ రాములు, రాజేశ్వరి, ఆత్కూరి వెంకటి, పందుల రాజు సహాయంతో బెల్లంకొండ రాములు ఎడ్లబండిపై తీసుకెళ్లి ఉరివేసి చిత్రీకరించారని పోలీసులు తెలిపారు. కాటారం పోలీస్ సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పోలీసు యాంత్రంగం అప్రమత్తంగా ఉంటుందన్నారు. క్షణికావేశంలో నేరాప్రవృత్తి పాలుపడి తమ జీవితాలను గుల్ల చేసుకోవద్దని సిఐ సూచించారు. ఏదేని సమస్య ఉన్న చట్ట పరిధిలో పోలీసుల సూచనల మేరకు నడుచుకోవాలని ప్రజలకు సిఐ సూచించారు.

# యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

**-జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి**

**-ఎస్సై చల్లారాజు**

**-సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్ గౌడ్**

*టేకుమట్ల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*



నేటి యువత చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోని అన్ని రంగాల్లో రాణించాలని జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, టేకుమట్ల ఎస్సై చల్లారాజు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ (టి) గ్రామంలో ఆరె క్షత్రియ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు వరికెల కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ 393వ జయంతి వేడుకల సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూల మాల వేసి కేక్ కట్ చేసి బాణ సంచాకాల్చి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎస్సై చల్లా రాజు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్ గౌడ్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ సనాతన ధర్మ పరిరక్షకుడని, హిందూ సామ్రాట్ గెరిల్లా యోదుడని, సర్వ మానవాళికి దిక్సూచిగా చరిత్ర పుటల్లో నిలిచిపోయాడని, శివాజీ మొగలు పాలకులను తరిమికొట్టి శిరిశామైన మారాఠీ సామ్రాజ్యాన్ని స్థాపించి పేరు ప్రఖ్యాతలు పొందాడని మహేందర్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో ఆర్య క్షత్రియ సంఘం మండల నాయకులు కౌడాగాని మహేందర్ గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ మహాసభల్లో మారేపల్లి మల్లేష్



*టేకుమట్ల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

బీహార్ రాజాధాని పాట్నాలో ఈ నెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ మహాసభలకు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా హాజరైనట్లుగా మారేపల్లి మల్లేష్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని మారుమూల అంకుషాపూర్ గ్రామంలో జన్మించిన మారేపల్లి మల్లేష్‌కు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ మహాసభలకు తెలంగాణ ప్రతినిధిగా అవకాశం దొరకడం చాలా ఆనందంగా ఉందని, మారేపల్లి మల్లేష్ అన్నారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ బీహార్ శాసనసభ పక్ష నేతలైన మహబూబ్ ఆలం, ఉప నేత సత్యా దేవరావు మర్యాద పూర్వకంగా కలిసినట్లు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ తెలిపారు. ఆయన వెంట సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, తదితరులు ఉన్నారని మారేపల్లి మల్లేష్ తెలిపారు.

# కేటిఆర్ సభను విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

ఈనెల 23న తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ భూపాలపల్లి నియోజక వర్గంలో పర్యటిస్తున్నందున విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ నాయకులు, కార్యకర్తలను కోరారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 22వ వార్డులో కౌన్సిలర్ ముంజాల రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనార్ధన్ ముఖ్య అతిధిగా హాజరై





మాట్లాడారు. కేటిఆర్ పర్యటన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని ఈ సందర్భంగా కోరారు. అదే విధంగా 1వ వార్డులో గడ్డిగానిపల్లిలో కేటిఆర్ సభను విజయవంతం చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ ఇంటింటికి వెళ్లి హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గోనే రవీందర్, ప్రధాన కార్యదర్శి సెగ్గెం రామయ్య, బెంబడి కోటేశ్వర్, జాడీ కుమార్, దుర్గం రాజు, దుర్గం రాజేశ్, సెగ్గెం లింగమూర్తి, రాజసమ్మయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 20,23వ వార్డులలో కౌన్సిలర్ చల్ల రేణుక, మేకల రజితమల్లేష్‌ల ఆద్వర్యంలో కార్యకర్తలతో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి కేటిఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు.




## అటవీ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన

*భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలంలోని నాగారం, ఆజంనగర్, నందిగామ, దీక్షకుంట, దూదేకులపల్లి, లంబాడితండ, గొల్లబుద్దారం, ఆముదాలపల్లి, కమలాపూర్ గ్రామాల్లో ఆదివారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రూ 2 కోట్ల 72 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, ఎంపిపి మందల లావణ్య, నాయకులు మందల రవీందర్‌రెడ్డి, పిన్‌రెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి

*రాయపర్తి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*



మండలంలోని పెరికెడు గ్రామంలో ఎంపిటిసి బండి అనూష రాజబాబుల నానమ్మ బండి యాకమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి కుటుంబాన్ని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, సారంగం, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐతరామ్‌చందర్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ చిన్నాల తార రాజబాబు, ఎంపిటిసిలు బిల్లా రాధిక సుభాష్‌రెడ్డి, మునావత్ వెంకన్న, గాడిపెల్లి వెంకన్న, భూక్య క్రాంతి, గోవింద్‌నాయక్, సుభాష్, కందికట్ల రాజయ్య, పీఎసిఎస్ డైరెక్టర్ గబ్బెట యాకయ్య, సోమ్లానాయక్, పార్టీ ముఖ్య నాయకులు దోకుడు దేవేందర్, బొమ్మెర వీరస్వామి, అమ్మిరెడ్డి, సంకినేని ఎల్లస్వామి, ఎండి అంజాద్, వెంకటచారి పాల్గొన్నారు.

## హనుమాన్ విగ్రహ ప్రతిష్టకు 30వేల విరాళం

*రాయపర్తి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*



మండలంలోని గణేష్‌కుంటలో నూతనంగా నిర్మిస్తున్న అంజనేయస్వామి ఆలయంలోని విగ్రహ ప్రతిష్టాపన కోసం హనుమాన్ విగ్రహ కొనుగోలు కోసం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 30116 రూపాయలను విరాళంగా అందించారు. భగవంతుని ఎడల తనకున్న భక్తిని గణేష్‌కుంటతండా, తండావాసుల పట్ల ఉన్న తన అభిమానాన్ని చాటుకున్నారు.

## నేడు ఐడీవోసీలో గ్రీవెన్స్‌డే

*కొత్తగూడెం, ఫిబ్రవరి 19 - ప్రభాతవార్త:*

స్థానిక సమీకృత జిల్లా అధికారుల సముదాయపు కార్యాలయంలో (ఐడీవోసీ)లో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నామని, అధికారులు సకాలంలో హాజరుకావాలని డీఆర్వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలెఇపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని అన్నారు.

## రాంపూర్ ఎంఆర్‌పిఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

*భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలం రాంపూర్ ఎంఆర్‌పిఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు మండల కన్వీనర్ కాల్వ రాజేందర్ తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షులుగా నీలాల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా నీలాల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా నీలాల సారయ్య, కార్యదర్శిగా కాసిపాక పోచయ్య, ప్రచార కార్యదర్శిగా నీలాల నరసయ్య ఎన్నికయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమం ఏర్పాటుకు సహకరించాలి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో అఘోర కినారాం బాబా ఆశ్రమం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. త్రివేణి సంగమం అయిన కాళేశ్వరంలో ఆశ్రమం నిర్మాణం కోసం రెండు ఎకరాల స్థలంను కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని కట్ల పూర్ణచందర్, పానుగంటి శ్రీనివాస్, గెద్దెడ రాము, దూడ సుధాకర్, బట్టు సంపత్, దేవరకొండ ముత్తు తదితరులు కోరారు.



# పేద ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ సర్కార్

*భూపాలపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

పేద ప్రజలను మోసం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ సీపీఐ, సీపీఎంలతో కలసి ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని ఆర్థికంగా నష్టం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి ఆరోపించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాటం చేయాలని, వచ్చే ఎన్నికలలో గెలిస్తే ఇళ్ల స్థలాలు అందజేస్తామని మరో మారు మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్మాణం చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పేదలకు పంచకుండా జాప్యం చేయటంతో పాటు కమ్యూనిస్టులతో కలసి



పేదలతో పోరాటాలు చేయించటం జరుగుతుందని అన్నారు. ఇళ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజులలో మూడు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్, ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, నాయకులు బట్టు రవి, దొంగల రాజేందర్, సామల మదు సూదన్‌రెడ్డి, నాంపల్లి కుమార్, ఆసం సురేష్, జంజర్ల సురేష్, బాలు, వీరబాబు, రమేష్, శ్రీను, శివనాత్రివేణు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం.. కమనీయం...

## -ఘనంగా కురవి వీరభద్రస్వామి కళ్యాణం
## -భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగాణం

కురవి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ భద్రకాళిసమేత వీరభద్రస్వామి కళ్యాణం శనివారం ఘనంగా జరిగింది. స్వామివారి,



అమ్మవారి ఉత్సవమూర్తులను వేరువేరుగా ఊరేగింపుతో గ్రామ పురవీదుల గుండా భక్తుల దర్శనార్ధం తీసుకెల్లి గ్రామ నడిబొడ్డున ఎదుర్కొలు కార్యక్రమం నిర్వహించారు. కాగడాల వెలుగులో ఉత్సవమూర్తుల ఎదుర్కొలు అనంతరం కళ్యాణమండపానికి తీసుకొచ్చారు. అలాగే స్వామివారికి జిల్లా ఎస్పి



శరత్‌చంద్రపవార్ తలంబ్రాలు, ఆర్డివో కొమురయ్య, ఆలయ చైర్మన్ బాదావత్ రామునాయక్‌లు పట్టువస్త్రాలు సమర్పించారు. వడిబియ్యాన్ని సర్పంచ్ నూతక్కిపద్మానర్సింహరావు సమర్పించారు. ఆదివారం తెల్లవారుజామున వేదమంత్రోచ్చరణల మద్య గణపతి పూజ, పుణ్యావచనం, విశేషసంకల్పం, కంకణపూజ, యజ్ఞోపవీతరణ, స్వామివారికి అమ్మవారికి భాషికదారణ, వస్త్రాల సమర్పణ, మాంగళ్యదారణ, ముత్యాల తలంబ్రాలు వేద పండితుల ఆశీర్వచనంతో స్వామివారి కళ్యాణం వైభవోపెతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు శివకిరణ్, శ్రీకర్, ఆలయ అర్చకులు అనిల్‌కుమార్‌శర్మ, శ్రీనివాస్, తేజస్‌శర్మ, పుణ్యమూర్తి, శివుడు, కురవి గ్రామ సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, ధర్మకర్తలు మేక



నాగిరెడ్డి, కొణతం విజయ్, సిహెచ్ మల్లయ్య, బండి యతిరాజ్, రమేష్, ఎన్ వెంకట్రమణ, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలను ప్రొత్సహించాలి

డోర్నకల్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త: సమాజంలో ప్రతి ఒక్కరు క్రీడారంగంలో ముందుండాలని సిపియం మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండలంలోని అమ్మపాలెం గ్రామంలో సిపియం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో క్రికెట్, వాలిబాల్ క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు గ్రామీణ క్రీడలను ప్రొత్సహించినట్లైతే క్రీడాకారులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం సిపియం పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి క్రీడలను నిర్వహించడం జరుగుతు దని, అందుకు ప్రతి క్రీడాకారుడు క్రీడల పట్ల ఆసక్తిచూపితే ఉద్యోగ అవకాశాలుకూడా లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మసోత్ రాంబాయిశంకర్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు నలమాస రాకేష్, శ్రీకాంత్, ప్రసాద్, బండారి శివయ్య, వల్లపునేని సురేష్‌లతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

**-శివరాత్రిని పురస్కరించుకొని అన్నదానం:**

ప్రతిసంవత్సరం మండలంలోని అమ్మపాలెం గ్రామంలో సర్పంచ్ ధర్మసోతు రాంబాయిశంకర్



ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయానికి వచ్చిన భక్తులకు మహాఅన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమయ్య, శంకర్, సాంబయ్య, హరిష్, సురేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాట్లకు కృషి చేస్తా: నన్నపునేని

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్ శ్రీ ఛత్రపతి శివాజీ యువసేన రాజు పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ఛత్రపతి శివాజీకి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ పౌరుషానికి, ఆత్మాభిమానానికి ప్రతీక అని ఆయన పరిపాలన విధానం రాజనీతి అని ఎమ్మెల్యే కొనియాడారు. శివాజీ మహారజ్ ఏ ఒక్క కులానికి మతానికి సంబందించిన వారు



కాదని వారు భారతమాత ముద్దుబిడ్డ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతే కాకుండా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద తన స్వంత ఖర్చుతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రాజుపటేల్ గత ఆరు సంవత్సరాల నుండి శివాజీ మహారాజ్ యొక్క వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా అభినందించారు. అనంతరం స్థానిక పెద వృద్దులకు, వికలాంగులకు 25 కిలోల సన్నబియ్యం బస్తాలను పంపిణి చేయడంతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్‌జోషి, రైల్వేజెడ్ఆర్సిసి మెంబర్ చింతాకుల సునీల్, డివిజన్ అధ్యక్షులు సోల రాజు, టెంపుల కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, శివాజీ మహారాజ్, యువసేన యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతమాత వీరపుత్రుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: 393వ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను వరంగల్ మహానగరం 28వ డివిజన్ అధ్యక్షులు వెనిశెట్టి రోహిత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిన్నవారి వీధిలో ఛత్రపతి శివాజీ మహారజ్ శోభా యాత్ర ర్యాలీ నిర్వహించగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు నివాళ్లు అర్పించారు. ప్రదీప్‌రావు మాట్లాడుతూ మరాఠీ వీరుడిగా పేరుగాంచిన చిత్రపతి శివాజీ మొఘలుల



సామ్రాజ్యాన్ని ఎదిరించి, వారిని గడగడలాడించిన ధీరుడని కొనియాడారు. మొఘలుల దురాక్రమనలకు ఎద్దురొడ్డి, వారిని ఎదురించి హిందు సామ్రాజ్యాన్ని నెలకొల్పాడు. ఆనాడే సమానత్వ సాధనకు ప్రజా సంక్షేమం కోసం కృషి చేశారని భారతమాత ముద్దుబిడ్డ అయిన శివాజీ జీవిత చరిత్ర మనందరికీ స్పూర్తిదాయకం. ముఖ్యంగా శివాజీ న్యాయం, సత్యం, దేశ విలువల కోసం నిలబడే వ్యక్తిగా వారి ఆశయాలను యువత అనుసరించాలి. స్త్రీలను గౌరవించి, హిందు ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు, భరతమాత ముద్దుబిడ్డ మన ఛత్రపతి శివాజీ అని అన్నారు. ఈ వేడుకల్లో మహేష్‌పాటిల్, ప్రతాప్‌పాటిల్, శివాజీ, మహారాజ్ అభిమానులు బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకాశీ విశ్వేశ్వర శ్రీరంగనాథ స్వామిని దర్శించుకున్న నగర మేయర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం తెల్లవారు జామున గ్రేటర్ వరంగల్ మహానగరం కాశిబుగ్గలోని శ్రీ కాశీ విశ్వేశ్వర రంగనాథ స్వామి దేవస్థానాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్‌తో పాటు స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేందర్, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, అకేన వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల లక్ష్మయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ఖిలావరంగల్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:



నేషనల్ హెల్త్‌మిషన్ కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న సుమారు 15వేల మందికి ఎటువంటి షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని ఏఐటియుసి ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్‌ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను మరిచి కాంట్రాక్టు ఉద్యోగస్తుల మాటే ఉండదని అన్ని ప్రభుత్వాలు ఎన్నికల్లో గెలిచన తర్వాత ఉద్యోగస్తుల కష్టాలు పట్టించుకోకుండా వారిని వెట్టిచాకిరి చేయించుకుంటూ ఇప్పుడు మాట మార్చి పర్మినెంట్ ఉద్యోగాలు చేసే చట్టం తమ పరిధిలో లేదనిన ఆరోగ్యశాఖ మంత్రి హరిష్‌రావు అనడం చాలా బాధాకరం అన్నారు. రాష్ట్రప్రభుత్వం 2016లో జీవోనెంబర్ 16ను విడుదల చేసి అందులో నేషనల్ హెల్త్‌మిషన్ ఉద్యోగులను మాత్రం ఎందుకు చేర్చలేదని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరిని పర్మినెంట్ చేయాలని లేనియెడల న్యాయం జరిగే వరకు పోరాడుతాం అన్నారు. ఫిబ్రవరి 22న హైద్రాబాద్ కమీషనర్ ఆఫీస్ ముందు తలపెట్టిన నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.నర్సింహ, డిప్యూటి సెక్రటరి బాబుయాదవ్, రాష్ట్రకమిటీ సభ్యులు సంగీత, దేవరాజ్, హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతిశివాజీ జయంతి వేడుకలు



ఖిలావరంగల్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త: భారతీయ ధర్మాన్ని కాపాడిన మహనీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని, ఆయన జయంతిని పురస్కరించుకొని ఆదివారం శంభునిపేట జంక్షన్‌లో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగశాయిపేట, శంభునిపేట యూవత ఆధ్వర్యంలో ఛత్రపతిశివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి శ్రీనాద్, రావుల నరేష్, కృష్ణ, బూర సంతోష్, ఎల్లగౌడ్, మోహన్, నవీన్, రాజు, సంయుక్త, రుద్రాన్ష్, రమేష్, రవికుమార్, ప్రశాంత్, ఆరేకటిక కులస్థులతో పాటు యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటమి ఎరుగని వీరుడు చత్రపతి శివాజి



మరిపెడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్త: భారతదేశంలో జరిగిన సుమారు 390యుద్దాలలో గెలుపుతప్ప ఓటమి ఎరుగని మహావీరుడు చత్రపతి శివాజి అని అతన్ని ఆదర్శంగా తీసుకొని యువతి, యువకులు ముందుకెళ్లాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం ఎల్లంపేట గ్రామంలోని చత్రపతిశివాజి యూత్ ఆధ్వర్యంలో మహారాజ్ చత్రపతిశివాజి 393 జయంతి వేడుకలను కెక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ముందుగా శివాజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అ మొగల్‌సామ్రాజ్యాన్ని ఎదురించిన యెదుడు శివాజి అని కొనియాడారు. శివాజి చరిత్రను భావితరాల వారికి అందించడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.శ్రీనివాస్, గుడిపూడి నవీన్‌రావు, డి ఎస్ రవిచంద్ర, రఘు, పుల్లయ్య, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# షర్మిల ఫ్లెక్సీలు దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు



నెల్లికుదరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండలకేంద్రంలోని వైఎస్ షర్మిల ఫ్లెక్సీలను బిఆర్ఎస్ శ్రేణులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. మచ్చలేని నాయకుడు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. ఆయన మహబూబాబాద్ నియోజకవర్గంలో చేస్తున్న సేవలు ప్రజలకే తెలుసని అన్నారు. చుట్టపుచూపుగా వచ్చిన షర్మిలకు ఏం తెలుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రస్థానం యాత్రలో భాగంగా వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఖబర్దార్ వైఎస్ షర్మిల మా నాయ కుడు ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కితీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకటేష్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ యాసం రమేష్, కసరబోయిన విజయ్‌యాదవ్,బీరవెల్లి యాద గిరిరెడ్డి, గుండా వెంకన్న, దేవెందంగ్‌రావు,బత్తిని అనిల్‌గౌడ్ నాయకులు బిక్కు నాయక్, బోజ్యనాయక్, జంగ వంశీ, వెన్నాకుల శ్రీనివాస్, షరిఫ్‌పాషా, అశ్విన్, ఎడ్ల మహేష్, బొల్లు లింగమూర్తి, జల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రైతులను దోపిడి చేస్తున్న ఎరువుల యజమానులు

దంతాలపల్లి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:

రైతు పంటసాగు కోసం అప్పులుతెచ్చి వ్యవసాయం చెసుకుంటుంటే ఇదే అదునుగా భావించి కొంతమంది ఎరువుల దుకాణ యజమానులు చట్టానికి విరుద్దంగా వ్యవహరిస్తున్నారని అలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిలభారత రైతుకూలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు బూర్గుల లింగయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతు పంటసాగు కోసం ఎరువుల మందులు కొనుగోలు చేస్తే కచ్చితంగా యూరియా బస్తాను కొనుగోలు చేయాలని శరతులు పెట్టడంతో రైతులు గత్యంతరం లేక యూరియాతో అవసరం లేకున్నా ఎరువుల దుకాణ యజమానులు ఇబ్బందులు తట్టుకోలేక కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వ్యాపారస్థుల దుకాణ లైసెన్స్ రద్దుచేసిరైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చిర్ర యాకయ్య, కమలాకర్, షాజాహన్, సోమయ్య తదితరులు ఉన్నారు.

## అడవి బిడ్డలకు పురిటి కష్టాలు ...!!

తాడ్వాయి, ప్రభాతవార్త :

అడవి బిడ్డలకు పురిటి కష్టాలు తప్పే విధంగా లేవనిపిస్తుంది. ఆధునిక పరిజ్ఞానంతో ప్రపంచం ముందుకు వెళ్తుంది. కానీ ములుగు జిల్లాలోని అడవి గ్రామాలలో నివసిస్తున్న ఆదివాసీ బిడ్డలకు ఇంకా వైద్యం అందక ప్రాణాలు పోతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాల్లోని 9 మండల్లాల్లో ఆదివాసీలు నివసిస్తున్నారు. అడవుల్లో ఉంటున్న ఆదివాసీలకు ఏమైనా వ్యాధులు ప్రబలితే, గర్భిణీ మహిళలకు వైద్యం అందక ప్రాణాలు పోవాల్సి వస్తుంది. తాడ్వాయి మండలంలోని బయ్యక్కపేట గ్రామపంచాయతీలో దట్టమైన అడవిలో గల నీలాలతోగులో ఉంటున్న గొత్తికోయ మహిళలకు పురిటి నొప్పులు వచ్చాయి. మడకం జ్యోతి నడవలేని పరిస్థితిలో ఉంది. గూడెం వాసులంతా కలిసి మంఛంపై ఆమెను తీసుకుని వాగు దాక వచ్చారు. అక్కడి నుండి సర్పంచ్ గుర్రం రామసమ్మిరెడ్డి ట్రాక్టర్ సహాయంతో రోడ్డుకు తీసుకుని వచ్చారు. ఈ క్రమంలో ములుగు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి సమయం విషమించిందని ఆపరేషన్ చేయగా మగ బిడ్డకు సన్మనిచ్చింది. నాలుగు రోజుల తరువాత కుట్లు ఇప్పకుండానే అంబులెన్స్‌లో పంపించారు.

### -ములుగు ఆసుపత్రికి నిర్లక్ష్యపు జబ్బు చేసిందా ..?

ప్రజలకు మెరుగైన వైద్యం చేసి ప్రాణాలు కాపాడేందుకు ములుగు జిల్లా కేంద్రంలో నెలకొల్పిన సామాజిక ఆసుపత్రికి నిర్లక్ష్యపు జబ్బు చేసిందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రసూతి కోసం వచ్చిన గొత్తికోయ మహిళలకు ఆపరేషన్ చేశారు. ఆ కుట్లు ఇప్పలేదు. కేసిఆర్ కిట్ ఇవ్వకుండానే గూడెంకు అంబులెన్స్‌లో పంపారు. చేతులు దులుపుకోవడంతో సరైన వైద్యం అందక ఆ మహిళకు రాత్రికి రాత్రే ప్రాణం మీదకు వచ్చింది. మడకం జ్యోతికి సరైన వైద్యం అందక ప్రాణం మీదకు రావడంతో ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్‌కు తెలిపారు. అతని ట్రాక్టర్ ద్వారా వాగు నుండి రోడ్డుకు తరలించి ఈ విషయాన్ని కొడిశెల వైద్యులకు తెలిపారు. వెంటనే సంఘటన స్థలానికి చెరుకున్న కొడిశెల వైద్యులు ప్రాణాపాయంలో మడకం జ్యోతిని అంబులెన్స్‌లో వరంగల్ తరలించారు. ములుగు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే గొత్తికోయ మహిళకు ఇలా జరిగిందని ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

### -బయ్యక్కసేవ సర్పంచ్ సేవలు అభినందనీయం

నీలాలతోగు గొత్తికోయ మహిళ ప్రాణాపాయంలో ఉండగా తన ట్రాక్టర్ ద్వారా తీసుకుని వెళ్లి సేవలందించడాన్ని గుర్రం రమ సమిరెడ్డి సేవలు అభినందనీయంగా ఉన్నాయని, ఈ విషయం తెలిసిన వారంతా ఒసతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుడా నార్లాపురం నుండి బయ్యక్కపేట వరకు గల గ్రామాల పరిధి కొడిశెల పీహెచ్‌సీ పరిధిలోకి వస్తుంది. కొడిశెల వైద్యులకు ఈ విషయం తెలియడంతో సంఘటన స్థలంకు చేరుకున్నారు. జరిగిన విషయాన్ని అంతా సర్పంచ్ వారికి తెలియపరిచారు. ఇలాంటి సంఘటనలే పలు దఫాలుగా జరుగుతున్నాయని, తొందదగరగా తీసుకుని వెళ్లక పోతే మడకం జ్యోతికి ప్రాణాపాయం తప్పదన్నారు. సర్పంచ్ చేఇన సేవలను గ్రామస్తులు, వైద్య బృందం అభినందించారు.

### -కొడిశెల వైద్యులు, సిబ్బంది సేవలు ఎంతో గొప్పవి ..

కొడిశెల వైద్యులు, సిబ్బంది సేవలు ఎంతో గొప్పవని, ప్రజలు ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు కొడియాడారు. నీలాల తోగులోని గొత్తికోయ మహిళ పురిటి నొప్పులతో అవస్థలు పడుతూ స్పృహ కోల్పోయింది. విషయం తెలుకున్న కొడిశెల వైద్యులు ఆ గూడెంను సందర్శించి వెంటనే ప్రథమ చికిత్స చేశారు. అనంతరం పరిస్థితి విషమింరచకపోతే ఈ విషయాన్ని జిల్లా వైద్యాధికారి ఆలం అప్పయ్య ఎంజీఎంను సందర్శించారు. ప్రాణాపాయంలో ఉన్న మడకం జ్యోతికి మెరుగైన వైద్యం అందించగాసారు. కొడిశెల వైద్య బృందంతో పాటు ఎంజీఏ అదికారులు కూడా మెరుగైన వైద్యం అందించాసాగారు. రపాణాపాయ స్థితి ఉడి ఒత్తి కోయ మహిళను కాపాడమయని తెలిపారు.

## ఘనంగా శివరాత్రి వేడుకలు

తొర్రూరు,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించవుకొని శ్రీమత్ విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం డివిజన్ కేంద్రంలోని పాటిమీద బ్రహ్మంగారి కళ్యాణమండపలంలో ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు కల్లూరి నాగేంద్రచారి ఆధ్వర్యంలో శనివారం రాత్రి అత్యంత వైభవోపేతంగా జరిగింది.కళ్యాణం జరిగిన అనంతరం ఆర్థికసాయం అందించిన దాతలను శాలువ, మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి తంగెళ్లపల్లి పూర్ణాచారి, కోశాధికారి అలుగోజు చంద్రశేఖరాచారి, ఉపాధ్యక్షులు ఉప్పోజు రామేశ్వరచారి, బోగోజు సదానందచారి,పబ్బోజు వెంకటాచారి, సహాయ కార్యదర్శులు పూర్ణాచారి, శ్రీనివాసచారి, గజ్జల వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కేటిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

గణపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో 23న జరిగే కేటిఆర్ బహిరంగ సభను మండలంలోని బిఆర్ఎస్ నాయకులు విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. కేటిఆర్ బహిరంగ సభకు మండలం నుండి పెద్ద ఎత్తున కార్యకరత్లఉ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలుసాని లక్ష్మీ నర్సింహరావు, పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, ఇంచార్జ్ ఉమేష్, సముద్రాల శ్రీనివాస్, సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు మేకల రజిత, ఎంపిటీసీ శివశంకర్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పార్టీ కార్యర్తలు హాజరయ్యారు.

## ఘనంగా ఛత్రపతి శివాజి జయంతి

వాంకిడి,ప్రభాతవార్త :



వాంకిడి మండల కేంద్రంలో ఆదివారం ఛత్రపతి శివాజి వమరాజ్ 393వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. భాజాభజం త్రీలతో పాటు మంగళ హారతులతో మహిళలు ఛత్రపతి శివాజి మహరాజ్‌కు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భం గా ఆరెకుల అధ్యక్షుడు పెంటు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల జడ్పిటిసి డాక్టర్ అజయ్‌కుమార్, వాంకిడి సర్పంచ్ బండే తుకారాం, సింగిల్ విండో చైర్మన్ జాబోరే పెంటు, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు చాప్లె సీతారాం, మండోకర్ దాదాజి, జాబారే గణేష్, మండోకర్ మల్లయ్య, మక్కాజి, ఆరె సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలి

నెల్లికుదురు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలనే డిమాండ్‌లతో నేడు తలపెట్టిన కురవి నుండి మహబూబాబాద్ వరకు జరిగే పాదయాత్రకు కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వర్కర్స్ యూనియన్ నెల్లికుదురు మండల కన్వీనర్ బొల్లం ఎల్లయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నెలకు కనీసవేతనంగా 26వేల రూపాయలు ఇవ్వాలని, వారికి ప్రభుత్వం నుండి మౌళిక సదుపాయాలు కల్పించి వారికి ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు. కార్మికులకు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆయన వెంట నాయకులు మండల కో కన్వీనర్ నర్సయ్య, రవి, ఉప్పలయ్య, రాము, యాకన్న, ముత్తయ్య, యాదగిరి,మాన్సింగు, శ్రీను,బాబు,రమేష్ తదితరులు ఉన్నారు.

## చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండలంలో చత్రపతి శివాజీ 393వ జయంతి వేడుకలు జరిగాయి.నడికూడ మండల కేంద్రంలో ఆరెకుల నడికూడ మండల అద్యక్షుడు లోకటి నగేష్,నడికూడ గ్రామ అద్యక్షుడు హేండిగ వెంకటేష్ ఆద్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి.ఇందులో ఆరెకుల బందువులు పాల్గొన్నారు.మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో గ్రామ అద్యక్షుడు నాగుర్ల సంతోష్ ఆద్వర్యంలో జయంతి ఉత్సవాలు జరగగా ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాద్యక్షులు వరికెల కిషన్‌రావు పాల్గొన్నారు.చత్రపతి శివాజీ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని చట్ట సభల్లో ఆరెకులస్థులకు నాలుగు స్థానాలు కెటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమాలకు ఆరెకుల సభ్యులు పాల్గొన్నారు.

# గూడూరులో భజరంగ్‌దళ్ బైక్ ర్యాలీ



**ఆసుపత్రిలో రక్తదాన శిబిరం**

**గూడూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి సందర్భంగా భజరంగ్‌దళ్ మండలశాఖ, వరంగల్ యువ నేతాజీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ ప్రధాన వీధుల్లో ద్విచక్ర వాహన ఊరేగింపు నిర్వహించారు. జయంతి వేడుకల్లో భాగంగా మహబూబాబాద్ రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో గూడూరు సివిల్ ఆసుపత్రి ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక మేజర్ పంచాయతి సర్పంచ్ సూనావత్ రమేష్ నాయక్‌తో పాటు పలువురు యువకులు రక్తదానం చేసారు. కాగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరన్న వీరిని అభినందించారు. రెడ్ క్రాస్ సంస్థ ద్వారా జారీ చేసిన డోనర్ సర్టిఫికెట్లను వారికి అందజేసారు. శివాజీ సాహసమే స్ఫూర్తిగా యువత ముందుకు సాగాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మహబూబాబాద్ శాఖ చైర్మన్ వరప్రసాద్, భజరంగ్‌దళ్ కార్యకర్తలు కందికొండ శ్రీనివాస్, నాగెల్లి వంశీ, మనోజ్, రాజు, సురేష్, శేఖర్, శబరి, అఖిల్, విహెచ్‌పి జిల్లా కార్యదర్శి మేర్గు నరేష్, కృష్ణమోహన్, పింగిలి శ్రీనివాస్, కన్నె రాజు, అరుణ్‌కుమార్, కమలాకర్ పాల్గొన్నారు.

# గంగమ్మ జాతరను సందర్శించిన ప్రొఫెసర్



**గంగారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

గంగారం శివారులోని గుట్టపై కొనసాగుతున్న గంగమ్మ జాతరను కెయుసి ప్రొఫెసర్ డాక్టర్ ఈసం నారాయణ ఆదివారం సందర్శించారు. అక్కడ ఉన్న కాకతీయుల కాలం నాటి శివాలయ కట్టడాన్ని నిర్మాణానికి ఉపయోగించిన ఇటుకలు, శిలాఫలకాలను ఆయన ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈసం నారాయణ మాట్లాడుతూ గంగారం శివాలయ అభివృద్దికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన నిధులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, మాజీ ఎంపిపి ఈసం సమ్మయ్య, ఆదివాసీ ఉద్యోగుల జిల్లా ఉపాధ్యక్షుడు ముడిగ రాంచందర్ పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు, రిమాండ్

**రఘునాథపల్లి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :**

మండలంలోని కోమల్ల గ్రామంలో గత నెల 10వ తేదీన వేల్పుగొండ అశోక్ ఇంట్లో దొంగతనం జరగగా బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్న స్థానిక పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితుడు వేల్పు గొండ కృష్ణను కోమళ్ల రైల్వేగేట్‌వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిందితుడిని విలేకరుల సమావేశంలో ప్రవేశపెట్టి



ఏసీపీ రఘుచందర్ వివరాలు తెలిపారు. నిందితుడి దగ్గర ఐదుగ్రాముల గోల్డ్‌చైన్, పదిగ్రాముల బంగారు కడ్డీలు, నాలుగు గ్రాముల చెవికమ్మలు, పదితులాల గొలుసులు, రూ.30 వేల నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన జనగామ రూరల్ సీఐ సంతోష్, ఎస్ఐ వీరేందర్‌ను ఏసీపీ అభినందించారు. సమావేశంలో హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య, నవీన్‌రెడ్డి, కుమారస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# మొగలులను గడగడలాడించిన వీరుడు ఛత్రపతి శివాజి

**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :**

హిందూసామ్రాజ్యాన్ని స్థాపించి మొగలులను మూడు చెరువుల నీళ్లుతాగించిన మరాఠా యోధుడు శివాజీ మహారాజ్ అని జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు,చాగల్లు గ్రామ సర్పంచ్ పోగుల సారంగపాని అన్నారు. ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని చాగల్లు గ్రామంలో శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రను సారంగపాణి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో శివాజీ కమిటీ సభ్యులు, హిందూ బంధువులు, ప్రజలు పాల్గొన్నారు.

**- జఫర్‌గఢ్‌లో..:**

మండలంలోని సాగరం గ్రామంలో ఆరె సంక్షేమం సంఘం



ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఛత్రపతి శివాజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆరె కులస్తులు మల్లయ్య, రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ అండ్ ఒకేషనల్ ప్రాక్టికల్స్‌ను తనిఖీచేసిన డీఈసీ కన్వీనర్



**జనగామ, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :**

ఆదివారం జనరల్ అండ్ ఒకేషనల్ ప్రాక్టికల్స్ జరుగుతున్న దృష్ట్యా ఈసందర్భంగా డీఈసీ కన్వీనర్ బైరి శ్రీనివాస్, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు, వి.లలిత పలు కళాశాలలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు జనగామలోని ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కాలేజీ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రాక్టికల్స్ ఎగ్జామినర్స్ కు డీఈసీ కన్వీనర్ బైరి శ్రీనివాస్ తగిన సూచనలు, సలహాలు అందచేశారు. అలాగే ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు టీఎస్‌డబ్ల్యుఆర్ జేసి పాలకుర్తి, సాయివివేకానంద ఒకేషనల్ జూనియర్ కాలేజీ ఘన్‌పూర్, బీసీ వెల్ఫేర్ జూనియర్ కాలేజీ కరుణాపురం, పెద్దపెండ్యాలలో తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ కళాశాలలో ప్రాక్టికల్స్ పరీక్షలకు 825మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 796మంది విద్యార్థుల హాజరైనట్లు, 29మంది గైర్హాజరైనట్లు తెలిపారు.




## దూడల మల్లన్నగుడికి పదివేల విరాళం అందించిన బ్రహ్మారెడ్డి

**జఫర్‌గఢ్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :**



మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలోని యాదవుల ఇలవేల్పు శ్రీదూడల మల్లన్నస్వామి వారి శివకల్యాణం మహోత్సవానికి స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్, ప్రస్తుత జిల్లా రైతుబంధు సమితి సభ్యులు అన్నం బ్రహ్మారెడ్డి రూ.10వేలు విరాళంగా యాదవసంఘం పెద్దలకు అందచేశారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ యాదవ కులస్తులంతా తన ఆత్మీయ బంధువులని వారికి వారి ఆరాధ్యదైవం అయిన శ్రీదూడల మల్లన్న ఆలయానికి ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా ముందుంటానని తెలిపారు. ఈసందర్భంగా యాదవ కులస్తులు అన్నం బ్రహ్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యాదవ కులస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవం

**జఫర్‌గఢ్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :**



మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మల్లికార్జునస్వామి దేవస్థానం లో మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ నూకల మల్లేశ్ ఆధ్వర్యంలోనిర్వహించిన మల్లికార్జున కళ్యాణ మహోత్సవం వేదపండితులు, మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. కళ్యాణం తిలకించేందుకు గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా జడ్పీటీసీ ఇల్లందుల బేబిశ్రీనివాస్ హాజరై కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ నాగరాజు, ఉపసర్పంచ్ రేణుక సతీష్, మాజీ ఎంపీటీసీ మల్లం శ్రీనివాస్, శ్రీనివాస్, కుంభోజు మాధవ్, జోగుస్వామి, సింగిరెడ్డి మాధవులు, సత్యనారాయన, పాపాయ్య, రాజకొమురెల్లి పాల్గొన్నారు.

## నెరవేరిన చిరకాల జలకళ..

**చిల్పూర్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :**



మండలంలోని శ్రీపతిపల్లి, కొండాపూర్, లింగంపల్లి గ్రామ ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు గాను రూ.130కోట్ల పైపు లైన్ పనులను ఈనెల 27న బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేస్తారని పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్, సాగునీటి సాధన కమిటీచైర్మన్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ మండలంలోని శ్రీపతిపల్లి, కొండాపూర్, లింగంపల్లి గ్రామాల ప్రజల చిరకాల జలకళ నేరవేరిందని, ఆయా గ్రామాల ప్రజలు ప్రతీ ఇంటి నుంచి ఒక పండగ వాతావరణంలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా

**గంగారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ గంగారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు పూనుగొండ్ల గ్రామానికి చెందిన పెనక పురుషోత్తం ప్రకటించారు. ఈమేరకు ఆదివారం ఇక్కడ ఆయన ఒక ప్రకటన విలేకరులకు విడుదల చేసారు. మండలానికి చెందిన కొంతమంది కాంగ్రెస్ నాయకుల వ్యవహార తీరు నచ్చకనే తాను పార్టీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు పురుషోత్తం అందులో పేర్కొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన సిద్దులగుట్ట

## భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాల మీద నడిచిన భక్తులు

## గెలుపు ఆశీర్వాదంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**బచ్చన్నపేట, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :** హర.. హర.. మహాదేశ శంభోశంకర.. శివోహం.. శివోహం.. కోరిన కోరికలు తీర్చే కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చిన భక్తులు చేసిన నినాదాలతో ఆలయ ప్రాంగణం శివనామ స్మరణలతో మారుమోగిపోయింది. రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటైన సిద్దేశ్వరాలయంలో నాలుగురోజులుగా జరిగిన స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆదివారం తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం.. గెలుపు ఆశీర్వాదంతో ఘనంగా ముగిసాయి. శనివారం అర్ధరాత్రి వేలాదిమంది భక్తుల మధ్య లింగోద్భవ పూజ నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమానికి భక్తులు వేలాదిగా తరలిరావడంతో సిద్దులగుట్ట జనసంద్రమైంది. ప్రధాన పూజారి ఓం నమఃశివాయ ఆధ్వర్యంలో ఉదయం 5గంటలకు అష్టదిక్పాలక బలిహరణ, అగ్నిపూజ, బలిపూజ నిర్వహించడంతోపాటు అర్చనలు, అభిషేకాలు చేశారు. మొదట ఓం నమఃశివాయ సహచర పూజారులతో కలిసి అగ్నిగుండల వరకు చేరుకుని హరహరమహాదేవ శంభోశంకర అంటూ నిప్పులపై నడిచారు. అనంతరం భక్తులు సైతం నిప్పులపై నడిచి వారి భక్తిభావాన్ని చాటుకున్నారు.

**-ప్రశాంతవాతావరణంలో ఉత్సవాలు..:**

సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, ఈవో వంశీ పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగాయి. వేడుకల విజయవంతంలో పోలీసు, రెవెన్యూ, వైద్య, దేవాదాయ శాఖ అధికారులు, ఎన్‌సీసీ, ఆర్‌ఎస్‌ఎస్ వలంటీర్ల కృషి ఎంతో ఉందని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నీల శైలజ యాదగిరి, నీల శ్రీనివాస్, మినలాపురం శ్రీనివాస్, కరికె కరుణాకర్, శేఖర్‌రెడ్డి, ఓంనమఃశివాయ, రాజేందర్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, బానుచందరన, సదాశివుడు, మధు, కనకయ్య, శాశ్వత కల్యాణ మండప నిర్మాన దాత సదాశివరావు, లైటింగ్, స్టేజీ డెకరేసన్ దాత భద్రయ్య, ఏసీపీ దేవేందర్‌రెడ్డి నేతృత్వంలో సీఐ నాగబాబు, ఎస్ఐ సృజన్‌కుమార్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

**-విరాళాన్ని ప్రకటించిన దాత సదాశివరావు**

సిద్దేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి దాత సదాశివరావు రూ.10లక్షల విరాళం ప్రటించారు. గతంలో సదాశివరావు ఆలయ అభివృద్ధికి 35లక్షల విరాళం ఇవ్వగా ప్రస్తుతం పదిలక్షలు ప్రకటించారు.

**విజయవంతంపై హర్షం..:**

సిద్దేశ్వరాలయంలో నాలుగురోజుల పాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాలు ఆదివారం అగ్నిగుండాలు, గెలుపు ఆశీర్వాదంతో ముగిసినట్లు ఆలయ వర్గాలు ప్రకటించాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శివకళ్యానాన్ని విజయవంతం చేసిన అన్నివర్గాల ప్రజలు, భక్తులు ఆలయ సిబ్బంది, నాయకులు, పోలీసులు సిబ్బందికి రెవెన్యూ సిబ్బందికి వైద్య ఆరోగ్య సిబ్బందికి, వాలంటీర్లకు ఆలయ ఈవో వంశీ, సర్పంచన సతీష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సావాల జయప్రదంపై నిర్వాహకులు హర్షం వ్యక్తంచేశారు.





# సేవాలాల్ స్ఫూర్తితో గిరిజనుల సంక్షేమానికి కృషి

## పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావు



**తొర్రూరు రూరల్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** బంజారాల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషిచేస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలోని గిరిజన సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు దారావత్ జైసింగ్ ఆధ్వర్యంలో సేవాలాల్ దేవాలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు, గిరిజన ప్రజాప్రతినిధులతో మంత్రి ఎర్రబెల్లిని కలిశారు. ఈ నెల 26న పాలకుర్తి మండలకేంద్రంలో చేపట్టనున్న సేవాలాల్, మేరామాయాడి దేవాల నిర్మాణ భూమిపూజ కార్యక్రమంపై చర్చించారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని మతాలకు సమాన ప్రాధాన్యం కల్పిస్తూ ప్రతి పండుగను వైభవంగా నిర్వహిస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ బంజారాల అభివృద్ధి కోసం 3146తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన గొప్ప నేత కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పీఫ్లోర్‌లీడర్ మంగళంపెల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య, వెంకటనారాయణ, రవిరాథోడ్, గాంధీనాయక్, కిషన్, రాంసింగ్, రవీందర్, యాకమ్మ, కాలు, సోమ్ల, రమేష్, సరస్వతి, శంకర్, సాయికృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు కోట్లతో

# పాలకుర్తిలో సేవాలాల్ భవనం

## ఎకరం స్థలంలో ఒక గుడి ఫంక్షన్ హాల్ ఏర్పాటు

## రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**రాయపర్తి ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

సంత్ శ్రీ సేవాలాల్ 284వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 26న నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిలో ఒక ఎకరా స్థలంలో రూ.2 కోట్లతో పాలకుర్తిలో సేవాలాల్ భవనం, ఎకరం స్థలంలో ఒక గుడి ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు, ఈ నెల 26న ప్రత్యేక పూజలు, శంకుస్థాపన చేస్తామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గిరిజనులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడి గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ జయంతి సంప్రదాయ బద్దంగా ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. సంత్‌సేవాలాల్ మహారజ్ బంజారాల ఆరాధ్య దైవము అని అన్నారు. హిందు ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ నాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహానాయక్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు సర్పంచ్‌లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రుల శ్రద్దతోనే పిల్లల భవిష్యత్‌కు బంగారు బాట

## రాష్ట్ర మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్



**భీమదేవరపల్లి ప్రబాతవార్త ఫిభ్రవరి 19:** తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధతను, ప్రవర్తతతోను పిల్లల భవిష్యత్తు బంగారు మయం కాగలదని రాష్ట్ర మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కీర్తి శేషులు జన్నారపు హనుమయ్య కమల విగ్రహ ఆవిష్కరన సమావేవానికి మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే సతీష్ బాబు, జడ్పి చైర్మన్ మారెపల్లి సధీర్‌బాబులు ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో జన్మించిన హనుమయ్య దంపతులు తమ నలుగురు కుమారులను శ్రద్ధతతో క్రమ శిక్షణతో పెంచడం ద్వారా ఆ నలుగురు కొడుకులు ప్రయోజకులు అయ్యారని అన్నారు. తల్లిదండ్రులే పిల్లలకు తొలి గురువులు అని, వారి పెంపకమే వారి భవిష్యత్తుకు పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవి, స్థానిక సర్పంచ్ ఎర్రబెల్లి చంద్రకళ తిరుపతి రావు, సంగ సంపత్, సుమన్ రావు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుకుమార్, హనుమయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ శోభాయాత్రను అడ్డుకున్న పోలీసులు..

**జనగామ కల్చరల్, ప్రభాతవార్త :** మహారాజా శ్రీ చత్రపతి శివాజి 393వ జయంతి ఉత్సవాలను ఆరెకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక చౌరస్తాలోగల మహారాజా శ్రీ చత్రపతి శివాజి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంఘం జిల్లా అధ్యక్షులు మాసంపల్లి లింగాజి, జిల్లానాయకులు మోర్తాల ప్రభాకర్, దుదాటి శ్రీను, అన్నోజి, మోహన్, ప్రవీణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**చత్రపతి శివాజీ శోభాయాత్రను అడ్డుకున్న పోలీసులు..:**

ఛత్రపతి శివాజీ శోభాయాత్రను జనగామ పోలీసులు అడ్డుకున్న సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఈఘటనపై వివరాలు ఇలా ఉన్నాయి. శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని జనగామ రైల్వేస్టేషన్‌నుంచి నిర్వహిస్తున్న శోభాయాత్ర ర్యాలీకి డీజె పర్మీషన్ లేదని పోలీసులు ఆపడంతో జనగామలోని నెహ్రూపార్కు మెయిన్‌రోడ్డుమీద కూర్చుని నిరసన తెలిపారు. హిందూసంఘం నాయకులు, పోలీసుల చర్చల అనంతరం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తగా ర్యాలీ తీయాలని పోలీసులు తెలుపడంతో ర్యాలీని నిర్వహించారు.





# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**చిట్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

హిందూ ధర్మ పరిరక్షకుడిగా చరిత్ర పుటల్లోకి ఎక్కిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఆరే కులసంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న శివాజీ విగ్రహనికి పాలాభిషేకం చేసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న శివాజీ విగ్రహనికి పాలాభిషేకం చేసి, పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు రాజేందర్, రంపిస రవీందర్, ల్యాండ్ శంకర్ రావు, సాంభశివరావు, లింగారావు, బిజిగిరి సాంభయ్య, శ్రీనివాస్, రాజీరు, లటిక రాజు, శ్రీనివాస్, సాంభయ్య, రాజేందర్, రాజు, రాజేశ్వరరావు, వీరస్వామి, చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.